సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

బుధవారం • 9 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 165 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com/leaderramanamurthy/

www.twitter.com/leaderramanamurthy/

సార్వత్రిక సమ్మె పాక్షికం



7లో

అలోక్‌డే సీబీఐ రక్షకుడు

తేల్చిచెప్పిన సుప్రీమ్.. ఖంగుతిన్న మోదీ







న్యూఢిల్లీ: సీబీఐ కేసులో కేంద్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు.. ప్రభుత్వ తీరును తప్పుపట్టింది. అలోక్ వర్మను బలవంతంగా సెలవుపై పంపలేరని, ఆయననే సీబీఐ డైరెక్టర్‌గా తిరిగి నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ వర్సెస్ సీబీఐ కేసులో సుప్రీంకోర్టు మంగళవారం తీర్పును వెలువరిస్తూ.. కేంద్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా తప్పుపట్టింది. సీబీఐ అనేది స్వయం ప్రతిపత్తిగల

మిగతా 2లో

కర్నూలులో హైకోర్టు బెంచ్



కర్నూలు : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం కర్నూల్ జిల్లాలో పర్యటిస్తున్నారు. కోస్గి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జలధార ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేయనున్నట్లు చెప్పారు. కర్నూల్ జిల్లాలో 97 లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేశామన్నారు. మిగిలిన రెండు త్వరలో పూర్తి చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కర్నూలు ఎయిర్‌పోర్టు నుంచి అమరావతి, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌కు విమాన సర్వీసులు ఉంటాయని చంద్రబాబు పేర్కొన్నారు. త్వరలో ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ హబ్‌గా మారుతుందని చంద్రబాబు చెప్పారు. 200 ప్రముఖ కంపెనీలు ఓర్వకల్లుకు వచ్చే అవకాశముందని ఆయన అన్నారు. గని అల్ట్రా మెగాపవర్ సోలార్ పార్కు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ప్రాజెక్టని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని చంద్రబాబు కోరారు. జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఓర్వకల్లు సమీపం లోని గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, సోలార్ పార్క్‌ను ప్రారంభించిన సీఎం జాతికి అంకితం చేశారు.

పాదయాత్ర వారికే పేటెంట్



నాడు వైఎస్.. నేడు జగన్

సెంటిమెంట్ కొనసాగుతుందా

లక్ష్యం చేరుకుంటుందా

(ప్రత్యేక ప్రతినిధి)

పాదయాత్ర అన్నది ఈనాటి తరానికి పరిచయం చేసిన ఘనత అచ్చంగా వైఎస్సార్‌దేనని చెప్పాలి. అప్పట్లో మహాత్మాగాంధీ చేశారు, ఆ తరువాత ఎంతోమంది అనుసరించారు. వైఎస్‌కు ముందు చాలా ఏళ్ల క్రితం ఉత్తరాదికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ప్రధాని చంద్రశేఖర్ పాదయాత్ర చేశారు. అయితే, తెలుగు రాష్ట్రాలలో మాత్రం పాదయాత్ర గత రెండు దశాబ్దాలలో పాపులర్ రాజకీయ ఆయుధంగా మార్చిన గొప్పదనం మాత్రం రాజశేఖరరెడ్డిదేనని చెప్పాలి. 2003 ఏప్రిల్ 9న వైఎస్సార్ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి మొదలుపెట్టిన పాదయాత్ర సుదీర్ఘంగా 67 రోజుల పాటు కొనసాగింది. మధ్యలో రాజమహేంద్రవరం వద్ద ఆయన అస్వస్థతకు గురై వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకున్నారు తప్ప, మిగిలిన సమయం అంతా ఆయన అవిశ్రాంతంగా పాదయాత్ర చేస్తూ పోయారు. ఇక రాజశేఖరరెడ్డి పాదయాత్ర చేసినపుడు వేసవి ఎండలు దారుణంగా ఉన్నాయి. ఆ తరువాత వానలు కూడా జోరున కురిశాయి. ఈ రెండింటినీ లెక్కచేయకుండా ఏకంగా పద్నాలుగు వందల కిలోమీటర్ల దూరాన్ని ఆయన కలుపుతూ పాదయాత్రను కేవలం రెండు నెలల వ్యవధిలో పూర్తి చేశారు. ఇక, రోజుకు ఇరవై నుంచి పాతిక కిలోమీటర్ల దూరాన్ని వైఎస్ నడిచారు. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లను కలుపుతూ ఇచ్ఛాపురం వరకూ వైఎస్ పాదయాత్ర ఓ మహత్తర యాగాన్నే తలపించింది. పాదయాత్రకు ముందు తరువాత అన్నంతగా వైఎస్‌లో మార్పు కనిపించింది. ఆయనలోని సాత్వికుడు బయటకు వచ్చారు. కోపం నరాన్ని తెంచేసుకున్నానని విలేకరుల సమావేశంలో వైఎస్

మిగతా 2లో

ముగింపు అదిరేలా

వైసీపీ అధినేత జగన్ చేపట్టిన పాదయాత్ర బుధవారంతో ముగియబోతోంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం వద్ద జగన్ పాదయాత్రను ముగిస్తారు. పాదయాత్రలో ఇప్పటికే ఇచ్చాపురం సమీపంలోకి వచ్చిన జగన్ కొత్త కొజ్జీరియా గ్రామం నుంచి 9వ తేదీ ఉదయం తన పాదయాత్రను ప్రారంభించి లొద్దపుట్టి గ్రామం వద్ద మధ్యాహ్న భోజన విరామం కోసం ఆగుతారు. అక్కడి నుంచి మధ్యాహ్న విరామం తరువాత జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న విజయసంకల్ప స్తూపం వద్దకు

మిగతా 2లో



కనకమహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి

మాస్టర్ ప్లాన్

కొత్తగా 10 భవనాలు కొనుగోలుకు సన్నాహాలు

టీటీడీ రూ.10 కోట్లు ఆర్థిక సహకారం

ఆలయ కార్యనిర్వహణాధికారిణి మాధవి.

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు శ్రీ కనకమహాలక్ష్మి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేప డుతున్నట్టు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కార్యనిర్వహణాధికారిణి మాధవి తెలిపారు. మారశిర మాసోత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఉత్సవాలు విజయవంతం చేసిన భక్తులకు, వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఈ ఏడాది అత్యంత వైభవంగా మార్గశిర మాసోత్సవాలు నిర్వహించుకున్నామన్నారు. గత ఏడాదితో

మిగతా 2లో

హాల్‌కి అన్యాయం

రాహుల్ ధ్వజం



న్యూఢిల్లీ: నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)ను కాదని, ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్ సంస్థకు ప్రధాని మోదీ రూ.20 వేల కోట్లు కట్టబెట్టారని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. రఫేల్ ఒప్పందంలో భాగంగా ఇప్పటివరకూ ఒక్క విమానం కూడా దేశానికి రాకుండానే ఆ మొత్తం చెల్లించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై తాను సంధించిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ అబద్ధాలు వల్లె వేస్తున్నారని మండిపడుతూ ఆయన ట్వీట్ చేశారు. హిందుస్థాన్

జెట్ స్పీడ్ బిల్లు

అగ్రవర్ణ పేదల కోటా బిల్లు లోక్‌సభలో ప్రవేశం

ఉభయసభల్లో బిల్లు పాస్ కావడం లాంఛనమే

రాజ్యసభ ఓ రోజు పొడిగింపు • బిల్లుకి కాంగ్రెస్,మాయావతి మద్దతు • స్వాగతిస్తున్న పలు పార్టీలు

అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదించడంతో.. దీన్ని అమల్లోకి తీసుకొచ్చే ప్రక్రియ శరవేగంగా జరిగిపోతోంది. దీని కోసం రాజ్యాంగ సవరణ దిశగా కేంద్రం వడివడిగా అడుగులు వేస్తోంది. అగ్రవర్ణాలకు రిజర్వేషన్ కల్పించే విధంగా 124వ రాజ్యాంగ సవరణ బిల్లును ఇవాళ లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కొత్త రిజర్వేషన్ల కోసం రాజ్యాంగంలోని 15, 16 ఆర్టికల్‌కు సవరణ చేయనున్నారు.కాగా సరిగ్గా ఎన్నికల ముందు మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం "ఎన్నికల గిమ్మిక్కే" నంటూ ప్రతిపక్షాలు కేంద్రంపై విమర్శలు సంధిస్తున్నాయి. అయితే ఈ బిల్లుకు రాజకీయంగా విశేష ప్రాధాన్యం ఉండడంతో పార్టీలన్నీ మద్దతు ప్రకటించాయి. మరోవైపు బీజేపీ ఇప్పటికే తమ ఎంపీలకు విప్ జారీచేయడంతో.. ఇవాళే ఈ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

న్యూఢిల్లీ : న్యూఢిల్లీ : అగ్రకులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిన కేంద్రం ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందుకు సంబంధించి లోక్‌సభలో 124వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. కేంద్ర మంత్రి థావర్ చంద్ గహ్లోత్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగ

మిగతా 2లో

హలో.. ఫ్రెండ్

మోదీకి ట్రంప్ ఫోన్ కాల్




దిల్లీ/వాషింగ్టన్: భారత ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం సాయంత్రం ఫోన్లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు, రక్షణ రంగం, ఉగ్రవాదంపై పోరాటంలో పరస్పర సహకారంపై ఇరు దేశాధినేతలు చర్చించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం

మిగతా 2లో

జగమేమాయ!



మళ్లీ తెగబడ్డ పాక్




పూంచ్: జమ్మూ కశ్మీర్‌లోని నియంత్రణ రేఖ (ఎల్వోసీ) వద్ద పాకిస్తాన్ సైనిక మూకలు మరోసారి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయి. పూంచ్ జిల్లాలో మంగళవారం మోర్టార్ షెల్స్ ప్రయోగిస్తూ కాల్పులు మొదలు పెట్టాయి. ప్రత్యేకించి ఎల్వోసీని ఆనుకుని ఉన్న సైనిక పోస్టులు, గ్రామాలను లక్ష్యంగా చేసుకుని పాక్ రేంజర్లు కాల్పులు జరుపుతున్నట్టు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. ఈ కాల్పుల కారణంగా జరిగిన నష్టంపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు. కాగా ఒక్క 2018లోనే పాకిస్తాన్ దళాలు జమ్మూ కశ్మీర్‌లో 2,936 సార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయి. ఇంత పెద్ద సంఖ్యలో పాక్ రేంజర్లు కాల్పులకు తెగబడడం గత 15 ఏళ్లలో ఇదే తొలిసారి. గతేడాది పాక్ సైన్యం అకారణంగా జరిగిపిన కాల్పుల వల్ల 61 మంది ప్రాణాలు కోల్పోగా, 250 మందికి పైగా గాయపడ్డారు.







శబరిమలైలో అయ్యప్ప స్వామిని దర్శించుకుని వచ్చిన 400 మంది భక్తులకు స్థానిక గురుస్వామి శ్రీను రీడింగ్ రూమ్‌వద్ద అన్న సంతర్పణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గోడి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.



హాల్‌కి అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

ఎరోనాటిక్స్ నష్టాల్లో ఉందని, తమ ఉద్యోగులకు జీతాలు ఇవ్వ దానికి రూ.వెయ్యి కోట్లు సమ కూర్చుకోవాలని చూస్తోందని ఓ జాతీయ మీడియా సంస్థ ప్రచురించిన కథనం.. రఫేల్ వ్యవహారంలో కాంగ్రెస్-భాజపా మధ్య మాటల యుద్ధాన్ని మరింత పెంచింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థను నిర్వీర్యం చేయడం ద్వారా భాజపా ప్రభుత్వం అనిల్ అంబానీకి మేలు చేకూర్చేలా ప్రవర్తించిందని నిన్న పార్లమెంటు బయట రాహుల్ విమ ర్శించారు. ఇది భారత వ్యూహాత్మక సామర్థ్యాన్ని దెబ్బతీసినట్లే అవు తుందని అన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో కాంగ్రెస్ అడిగిన ప్రశ్నలకు నిర్మలా సీతారామన్ చెప్పిన సమాధానాల వీడియోను ఆయన ప్రదర్శించారు.

ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్తే ఈ ఏడాది పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారని, ఆలయ హుండీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ఉత్సవాలు సందర్భంగా ప్రతీ ఒక్కరు సమన్వయంగా వ్యవహరించి అమ్మవారిపై తమ భక్తిని చాటిచెప్పుకున్నారన్నారు. ముఖ్యంగా ఈ ఏడాది అమ్మవారి ఆలయ విస్తరణ పనులు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం స్థలాభావం మూలంగా ఏర్పడిన ఇబ్బందులను అధిగమించేందుకు యుద్ధప్రాతిపదికచర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఆలయాభివృద్ధి కోసం కొత్తగా 10 భవనాలు కొనుగోలు చేస్తు న్నట్టు తెలిపారు. ఇందు కోసం తిరుమల తిరుపతి దేవస్థానం 10 కోట్ల రూపాయలు అందచేసేందుకు సంసిద్దత వ్యక్తం చేసిందని, ఇందుకు సంబ ంధించి చర్యలు వేగవంతం అయ్యాయని తెలిపారు. అలాగే శిధిలావస్థలో వున్న పలు భవనాలను సైతం పునర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.రహదారి విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రత్యామ్మాయ రహదారిని ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు. చాలా కాలంగా భక్తులు ఎదురుచూస్తున్న ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తికానుందన్నారు. ఈ సమావేశంలో ఆలయ డిప్యూటీ ఈవో రమణ, ఏఈ రాంబాబు, ఐ.సూరి బాబు, పలువురు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఫ్రెండ్

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం వెల్లడించింది. తొలుత నూతన సంవత్సర శుభా కాంక్షలు చెప్పుకొన్న ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. గతేడాది భారత్-అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మెరుగుపడటంపై ఇరు దేశాధినేతలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతేడాది రెండు దేశాల మధ్య జరిగిన 2ꠂ2 చర్చలు, భారత్, అమెరికా, జపాన్ మధ్య జరిగిన తొలి త్రైపాక్షిక సదస్సు గురించి ప్రస్తావించారు. 2019లోనూ ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడేందుకు కృషి చేయాలని మోదీ, ట్రంప్ అంగీకారానికి వచ్చారు.

అలోక్‌డే సీబీఐ రక్షకుడు

(మొదటిపేజీ తరువాయి)

వ్యవస్థ అని, స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఉన్నందున రాజకీయ పక్షాలు జోక్యం చేసుకోకూడదని న్యాయస్థానం తీర్పును వెలువరించింది. అలోక్ వర్మను సెలవులపై పంపిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను కొటివేస్తూ... సీబీఐ డైరెక్టర్‌పై చర్యలు తీసుకునేముందు అపాయింట్‌మెంట్ కమిటీని సంప్రదించి ఉండాల్సిందని పేర్కొంది. అలోక్ వర్మపై ఆరోపణలు ఉన్నందున హైపవర్ కమిటీ విచారణ పూర్తి అయ్యే వరకు ఆయన ఎలాంటి విధాన పరమైన నిర్ణయాలు తీసుకోకూడదని సుప్రీం పేర్కొంది. కమిటీ విచారణ పూర్తి అయ్యి నివేదికను అందించిన తరువాతనే నిర్ణయాలు తీసుకుంటారని ధర్మాసనం తీర్పులో పొందుపరిచింది.

ముగింపు అదిరేలా

(మొదటిపేజీ తరువాయి)

బయలు దేరుతారు. తన యాత్ర ముగింపు సూచకంగా ఆకర్షణీ యంగా నిర్మించిన ఈ స్తూపాన్ని జగన్ ఆవిష్కరించి..ఆ తరువాత అక్కడికి రెండు కిలోమీటర్ల దూరంలోని ఇచ్ఛాపురం పట్టణంలోకి అడుగుపెట్టి బహిరంగ సభాస్థలికి చేరుకుంటారు. తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన ప్రజాప్రస్థానం పాదయాత్ర విజయస్తూపం, తన సోదరి షర్మిల చేసిన మరో ప్రజాప్రస్థానం స్తూపం మీదుగా జగన్ బహిరంగ సభకు వెళతారు. అక్కడితో ఆయన చారిత్రా త్మకమైన పాదయాత్ర ముగుస్తుంది. 341వ రోజు యాత్ర ముగింపు రోజున జగన్ సుమారు 9 కిలోమీటర్ల మేరకు నడిచే అవకాశం ఉందన్నారు. ఇడుపులపాయలోని వైఎస్ సమాధి వద్ద తొలి అడుగు పడిన జగన్ పాదయాత్రకు చివరి అడుగు ఇచ్ఛాపురం బస్టాండులో పూర్తవుతుందన్నారు.

పాదయాత్ర వారికే పేటెంట్

(మొదటిపేజీ తరువాయి)

చెప్పుకొచ్చారు. ఇకపైన నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతానని కూడా ఆయన ఓ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా, వృద్దులు, రైతుల సమస్యల పట్ల ఆయన చలించిపోయారు, వారి కోసం తాను అధికారంలోకి వస్తే ఏదో ఒకటి చేయాలని కూడా వైఎస్ గట్టిగా తీర్మానించుకున్నారు. ఓ విధంగా చెప్పాలంటే రాజమహల్‌లో ఉన్న గౌతముడు జనంలోకి వచ్చి వారి బాధలు తె లుసు కుని ఎలా బుద్ధు డిలా మారిపో యారో వైఎస్సాఆర్ సైతం జనం మధ్యన ఉంటూ వారి సాదకబాద కాలను స్వయంగా తెలుసు కుంటూ తనను తానూ మార్చుకున్నారు, తీర్చిదిద్దుకున్నారు. మరి, ఆయన బాటలోనే రాజకీయాలలో దూకుడుగా వచ్చిన వైఎస్ జగన్ తండ్రికి మించిన రీతిలో పాదయాత్ర చేపట్టారు. ఇడుపులపాయ టు ఇచ్ఛాపురంగా జగన్ పాదయాత్ర అప్రతిహతంగా సాగింది. 2017 నవంబర్ 6న జగన్ ఇడుపులపాయలో వేసిన తొలి అడుగు 2019 జనవరి 9 నాటికి ఇచ్ఛాపురంలో ప్రజా సంకల్పయాత్రగా పూర్తి చేసుకోబోతోంది. మొత్తం పదమూడు జిల్లాలు, మూడు వేల ఆరు వందల కిలోమీటర్ల దూరం, రోజుకు పది నుంచి పదిహేను కిలోమీటర్ల వేగం ఇలా సాగింది జగన్ పాదయాత్ర. పాదయాత్ర వైఎస్సార్‌లో మార్పు తీసుకువచ్చింది, మరి జగన్‌లో ఎలాంటి పరిణతి తెచ్చిందన్నది ఇక్కడ కీలక అంశం. అది మనకు అక్టోబర్ 26న కంటికి కట్టినట్లుగా కనపించింది. ఆ రోజున పాదయాత్రను నిలిపివేసి కోర్టు విచారణ నిమిత్తం హైదరాబాద్ వెళ్లేందుకు జగన్ విశాఖ విమానాశ్రయం వచ్చారు. అక్కడ జగన్‌పై శ్రీనివాసరావు అనే యువకుడు కోడి కత్తితో దాడి చేసి గాయపరచారు. త్రుటిలో తప్పిన ఈ ప్రమాదం వైసీపీ శ్రేణులతో పాటు, ఏపీ జనాన్ని నివ్వెరపోయేలా చేసింది. అయితే, జగన్ మాత్రం హుందాగా ఆ విషయాన్ని రచ్చ చేయకుండా ప్రాథమిక చికిత్స తీసుకుని హైదరాబాద్ వెళ్లిపోవడం మాత్రం ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంది. నిజానికి ఓ రాజకీయ నాయకుడు ఇలాంటి ఘటనలు జరిగితే వాటి నుంచి భారీగా లబ్దిపొందాలని చూస్తాడు. జగన్ మాత్రం ఆ విధంగా వ్యవహరించపోవడం ద్వారా తాను ఎంత ఎత్తుకు ఎదిగిందీ అక్కడే రుజువు చేసుకున్నారు, బహుశా పాదయాత్ర ప్రభావం జగన్ మీద గట్టిగా పడిందన్న దానికి ఇదొక నిదర్శనంగా చెప్పుకోవాలి. అదే విధంగా జగన్ పాదయాత్ర సందర్భంగా పలు రకాలైన ఇంటర్వ్యూలలో చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. స్వతహాగా తాను సహనంగా ఉంటానని, అయితే, పాదయాత్ర ద్వారా కోట్లాది మంది జనాలకు చేరువగా వెళ్లినపుడు మాత్రం వారికి తప్పకుండా అండగా ఉండాలనిపించిందని చెప్పారు. అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలని, వారి జీవితాలను మెరుగైన రీతిలో తీర్చిదిద్దాలన్న బలమైన సంకల్పం కలిగిందని చెప్పారు. పాదయాత్రతో తాను మరింతగా ప్రజాసేవ చేసేందుకు కట్టుబడి ఉన్నానని జగన్ అన్నారు. ఇక, వైఎస్ఆర్ పాదయాత్ర సందర్భంగా తన కుమారుడి రాజకీయ ప్రవేశంపై స్పందిస్తూ విలువైన సలహా సూచనలు అందించారు. రాజకీయం అంటే పూలపానుపు కాదని, ఎంతో ఓపిక, సంయమనం ఉండాలని, అలాగే, శ్రమపడే తత్వం అలవాటు చేసుకోవాలని అపుడే రాణించగలుగుతారని వైఎస్సార్ అన్నారు. తన కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని నాడు వైఎస్ఆర్ కూడా అనుకోలేదు, ఇదంతా 2003 నాటి మాట. అయితే, 2009 ఎన్నికలలో జగన్ కడప లోక్‌సభ నుంచి ఎంపీ కావడం జరిగింది. వైఎస్సార్ మరణానంతరం ఆయన ఏపీ రాజకీయాలలో క్రియాశీలకంగా మారాల్సివచ్చింది. కాంగ్రెస్‌ను ఎదిరించి సొంతంగా పార్టీ పెట్టడమే కాదు, గత తొమ్మిదేళ్లుగా జనంలోనే ఉంటూ ఎన్నో పోరాటాలకు నాంది పలికారు. ఎన్నో యాత్రలను చేపట్టారు. తండ్రికి మించిన తనయుడుగా జనానికి చేరువ అయ్యారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ ఇటీవల వైఎస్సార్, జగన్‌ల గురించి పోలిక తెస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.

జగన్‌కి పాదయాత్రకు వస్తున్న స్పందన దేశంలోనే ఎక్కడా ఏ నేతకూ లేదని అన్నారు. అదే విధంగా, జగన్ మంచి వక్తగా మారారని, తండ్రికి మించిన వాక్చాతుర్యం సంపాదిం చారని, సమస్యలను జనాలకు బాగా కమ్యూనికేట్ చేయగలుగుతున్నారని చెప్పారు. ఇది కూడా పాద యాత్రలో జగన్ సాధించిన ఓ విజయంగా చెప్పు కోవాలి. ఇక, నాడు వైఎస్ఆర్ పాదయాత్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులను మార్చివేసింది. అప్పటికి ఎవరూ ఢీ కొట్టలేని స్థితిలో పరిపాలన సాగిస్తున్న చంద్రబాబుకు వ్యతిరేకంగా బలమైన రాజకీయ వాతావరణాన్ని సృష్టించగలిగింది. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను స్థిరంగా నిలపగలిగింది. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఆయన తనయుడు జగన్ చేస్తున్న పాదయాత్ర సైతం ఏపీలో రాజకీయంగా భారీ మార్పులకు కారణమైంది. జగన్ పాదయాత్ర చేపట్టేనాటికి బీజేపీ, టీడీపీ, జనసేన మిత్రులుగా ఉండేవారు. పాదయాత్ర ఆరు నెలల పాటు సాగిన తరువాత కేంద్రంలోని బీజేపీ సర్కార్ నుంచి టీడీపీ విడిపోయింది. అదే సమయంలో జనసేన కూడా టీడీపీనీ వీడి సొంత రాజకీయ పంథాను ఏర్పాటుచేసుకుంది.

ఈ విధంగా ఏపీలో పటిష్టంగా ఉన్న మైత్రీబంధాన్ని ముక్కలు చేసిన ఘనత కచ్చితంగా జగన్ పాదయాత్ర ఫలితమేనని చెప్పకతప్పదు. అదే విధంగా, పాదయాత్రకు ముందు ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ అంతగా పటిష్టంగా లేదు, జనంలోనూ టీడీపీని, బాబును ఢీ కొట్టగల సామర్థ్యం జగన్‌కు ఉందా అన్న సంశయం ఉంటూ వచ్చింది. జగన్ పాదయాత్ర ద్వారా వాటికి సరైన సమాధానం చెప్పగలిగారు. పాదయాత్ర ద్వారా తన వ్యక్తిత్వాన్ని జనానికి బాగా తెలిసివచ్చేలా చేయగలిగారు. తాను ఎంతటి దృఢ చిత్తున్నో కళ్లకు కట్టినట్లుగా చేశారు. అంతే కాదు, తాను ఎంతటి మృదు స్వభావిలో కూడా పాదయాత్రలో అనేక సంఘటనల ద్వారా చాటి చెప్పారు. ముఖ్యంగా, చిన్నారులు, వృద్దులు, ఆపన్నుల పట్ల జగన్ చూపిన అభిమానం, కరుణ, వారికి ఇచ్చిన భరోసా జగన్‌లోని లోపలి మనిషిని బయటకు తెచ్చాయి. మొత్తం మీద చూసుకుంటే రేపటి ఎన్ని కలలో వైసీపీ గెలిచి తీరుతుందన్న గట్టి సంకే తాలను జగన్ పాద యాత్ర ద్వారా అందించగలిగారు.

ఇవన్నీ ఇలా ఉంటే ఏపీ వరకూ తీసుకుంటే పాద యాత్ర అన్నది ఓ సెంటిమెంట్‌గా మారిపోయింది. 2003 లో పాద యాత్ర చేసిన వైఎస్సార్ 2004లో మంచి మెజారిటీ సాధించి ముఖ్యమంత్రి కాగలిగారు. అదే విధంగా, 2013లో పాదయాత్ర చేసిన టీడీపీ అధినేత చంద్ర బాబు 2014 ఎన్నికలలో గెలిచి నవ్యా ంధ్రకు తొలి సీఎం అయ్యారు. ఇక, 2017 చివరలో పాద యాత్ర చేపట్టిన జగన్ 2019 ఎన్నికలలో ముఖ్య మంత్రి అవుతారా. ఆ సెంటిమెంట్‌ను కొనసాగిస్తారా అన్నది చూడాలి.

జెట్ స్పీడ్ బిల్లు

(మొదటిపేజీ తరువాయి)

సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే ఉభయ సభల్లో 2/3 వంతు మెజారిటీ అవసరం జనరల్ క్యాట గిరీలో అగ్రకులాలకు మోదీ సర్కార్ పది శాతం కోటా ఇవ్వాలనుకుంటున్నది. వార్షికాదాయం రూ.8లక్షల లోపు ఉన్నవారు ఈ కోటా పరిధిలోకి వస్తారు. ప్రధాని మోదీ అధ్యక్షతన సోమవారం ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో అగ్రవర్ణ కోటాకు పచ్చజెండా ఊపారు. ఇటీవలి ఉత్తరాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాభవం నేపథ్యంలో మోదీ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఇప్పటివరకు ఆర్థికంగా వెనుకబడినప్పటికీ జనరల్ క్యాటగిరీ అభ్యర్థులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వర్తించేవి కావు. కేంద్రం తాజా నిర్ణయంతో వారికి కోటా ఫలాలు దక్కనున్నాయి.

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు మంచిదే: మాయావతి

అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) అధినేత్రి మాయావతి స్వాగతించారు. రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ బిల్లుకు మద్దతిస్తామని ప్రకటించారు. అయితే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మోదీ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాజకీయ గిమ్మిక్కుగా ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలని కూడా మాయావతి అభిప్రాయం వ్యక్తం చేశారు.

కాంగ్రెసూ..సైసై

విద్య, ఉద్యోగాల్లో అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర మంత్రివర్గం ఈ రోజు తీసుకున్న నిర్ణయం ఎన్నికల గిమ్మిక్కుగా కాంగ్రెస్ అభివరిస్తూనే చన పద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఈ మేరకు ట్వీట్ చేశారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం కొత్తగా రిజర్వేషన్లు ఎలా కల్పిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల ఎనిమిదిన్నర నెలల తర్వాత ఈ నిర్ణయం తీసుకుందంటే అది ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణ యంగా భావించాల్సి ఉంటుందన్నారు.

అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లకు ఆప్ మద్దతు

మరోవైపు అగ్రవర్ణాల్లోని పేదల కోటాకు ఆప్ మద్దతు ప్రకటించింది. అన్ని పార్టీల మద్దతు కూడగట్టి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. అగ్రవర్ణాల్లోని పేదలకు రిజర్వేషన్లు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ఆప్ నేత సంజయ్ సింగ్ అన్నారు. ఈ రిజర్వేషన్ల అమలులో కేంద్ర ప్రభుత్వానికి తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టి ఈ బిల్లును ఆమోదించాలని, లేకపోతే కోర్టు అడ్డుకుంటుందన్నారు. 50శాతం రిజర్వేషన్లు మించితే కోర్టు తీర్పు ఆటంకమవుతుందన్నారు. అదే జరిగితే కేంద్రం నిర్ణయం ఎన్నికల స్టంట్ అవుతుందని, అగ్రవర్ణాల్లో పేదలను మోసం చేసినట్టు అవుతుందని చెప్పారు. తద్వారా ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయన్నారు.

కేంద్రం నిర్ణయం తప్పు: ప్రకాశ్ అంబేద్కర్

అగ్రవర్ణాల్లోని పేదలకు 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ తప్పు పట్టారు. గతంలో ఇలాంటి నిర్ణయం తీసుకున్నా చెల్లుబాటు కాలేదని చెప్పారు. రాజ్యాంగ సంస్థలను దెబ్బతీసే చర్యల్లో భాగంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వ్యాఖ్యానించారు.

సవరణలు చేయాలన్న కేసీఆర్

అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో పది శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ పది శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పందించారు. కేంద్రం పార్లమెంట్ లో ప్రవేశపెట్టే ఈబీసీ రిజర్వేషన్ల బిల్లులో సవరణలు కోరాలని టీఆర్ఎస్ ఎంపీలకు సీఎం కేసీఆర్ ఆదేశించారు. తెలం గాణ ముస్లింలలో వెనుకబడిన వారికి 12 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మా నం చేసి కేంద్రానికి ఇప్పటికే ప్రభుత్వం పంపింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాలను కేంద్రం ఆమోదించాల్సి ఉంది. ఇప్పుడు కేంద్రం రిజర్వేషన్ల పెంపును చేపట్టినందున రాష్ట్ర తీర్మానాలను కూడా ఈ బిల్లులో చేర్చాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. ఈబీసీ రిజర్వేషన్ల బిల్లులో సవరణలు చేసి, తెలంగాణ డిమాండ్లు నేరవేర్చాలని కేంద్రాన్ని కోరాలని ఎంపీలను సీఎం ఆదేశించారు.

రాజ్యసభ ఒక రోజు పొడిగింపు

అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సంబంధిత బిల్లును ప్రవేశ పెట్టేందుకు వీలుగా రాజ్యసభ సమావేశాలను ఓ రోజు పొడిగిం చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ వినతికి రాజ్యసభ చైర్మన్ వెంకయ్యానాయుడు ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 11న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మంగళవారంతో ముగియ నున్నాయి. సంబంధిత రాజ్యాంగ సవరణ బిల్లును ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. అనంతరం బుధ వారం రాజ్యసభలో ప్రవేశపెట్టనుంది. ఇందుకు వీలుగా బుధవారం కూడా రాజ్యసభ సమావేశం కానుంది.

అగ్రవర్ణాల్లో పట్టు సాధించేందుకే..!

అగ్ర కులాల్లోని పేదలకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ దశాబ్దాలుగా ఉంది. కొంతకాలంగా గుజరాత్‌కు చెందిన పాటిదార్ ఉద్యమ నేత హార్దిక్‌పటేల్ అగ్రవర్ణాలకు చెందిన తమ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలంటూ ఆందోళనల్ని తీవ్రతరం చేశారు. ఇటీవల కీలకమైన మూడు రాష్ట్రాల్లో బీజేపీ ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ అంశాన్ని కమలనాథులు గేమ్ ఛేంజర్‌గా భావిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉత్తరాదిలో అగ్రకులాల్లో గట్టి పట్టున్న బీజేపీ తాజా నిర్ణయంతో తన ఓటు బ్యాంకును మరింత బలోపేతం చేసుకునేందుకే రిజర్వేషన్లను తెరపైకి తెచ్చిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రలో భారీగా లబ్ది పొందేందుకు కమలనాథులు కసరత్తు చేస్తున్నారని వారు చెబుతున్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్స్ అనుబంధ సంస్థ అయిన వాసవీక్లబ్ వాల్తేర్ కపుల్స్ ఆధ్వర్యంలో రానున్న సంక్రాంతి పండుగ ను పురస్కరించుకుని మహిళలకు రంగోళి, గొబ్బెమ్మల పూజలపై 11వతేదీ మధ్యాహ్నం 3గంటలకు పోటీలునిర్వహిస్తున్నట్టు క్లబ్ సభ్యురాలు టి పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ఆసక్తిగల మహిళలు 7330 837433 టి మానస, 9248188644 పి స్వాతిలకు ఫోన్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమ నిర్వహ ణలో నగరంలో ఖ్యాతి గాంచిన ఎఎన్‌ఆర్‌షాపింగ్‌మాల్ యాజమా న్యం స హాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఈ పోటీలను నగరంలోనిపోర్టు స్టేడియం పక్కన వున్న కిరణ్ పార్కు, విశాఖనందు ఉంటాయన్నారు.

జగన్ పాదయాత్రకు జనం బ్రహ్మరథం

వైసీపీ రాష్ట్ర అధికారప్రతినిధి కొయ్య ప్రసాద్‌రెడ్డి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: వైసీపీ నేత జగన్మోహనరెడ్డి గత 340 రోజులుగా చేసిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని వైసీపీ రాష్ట్ర అధికారప్రతినిది కొయ్య ప్రసాద్‌రెడ్డి కొనియాడారు. జగన్మోహనరెడ్డి ఇడుపులపాయలో పాదయాత్ర ప్రారంభించి ఇచ్ఛాపురంలో ముగియనున్న సందర్భంగా మంగళ వారం సంపత్‌వినాయక దేవాలయం వద్ద 309 కొబ్బరికాయలు కొట్టి స్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి అవడం కాయమన్నారు. అడుగడుగునా ఆదరణ చూపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పార్టీ గెలుపునకు కృషిచేయాలన్నారు. ఇచ్ఛాపురం ముగింపుసభకు కార్యకర్తలంతా బయలుదేరాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైసీపీ నేతలు జంగా కృష్ణమూర్తి, నర్సయ్యగౌడ్, చంద్రశేకరరెడ్డి,మళ్ళ విజయప్రసాద్, కెకె రాజు వంశీకృష్ణాశ్రీనివాస్‌యాదవ్, తిప్పల నాగిరెడ్డి, చొక్కాకుల వెంకట్రావు,నడింపల్లి కృష్ణంరాజు, మొల్లి అప్పారావు, పీలా వెంకటలక్ష్మీ, రవిరెడ్డి, ఫరూకీ, రెయ్యి వెంకటరమణ,బోని శివరామకృష్ణ, ఫక్కి దివాకర్, ఎస్ ఏ స్వామి అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



జనసేన నాయకులు గంపల గిరిధర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ విద్యుత్‌శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు గంపల గిరిధర్ డిమాండ్ చేశారు. ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా సీఐటీయూ నాయకులు అజశర్మ, జనసేన నాయకులు గంపల గిరిధర్, పలువురు నాయకులు కార్మికులకు నిర సనకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖమం త్రి ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన వారే అయినప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాక పోవడం విచారక రమ న్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన ఈ పోరాటానికి తమ మద్దత్తు వుం టుందని, భవి ష్య త్తులో వారు జరిపే పోరాటాలకు కూ డా వైసీపీఅండగ్ వుంటుందని ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమం లో పలువురు జనసేన, సీపీఎం నాయకుల తో పాటు ఉద్యో గాల సంఘాలకు చెందిన నాయకులు, పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె పాక్షికం

మూతపడిన పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు
మోడీ గద్దె దిగాలి: సీపీఎం నాయకులు నర్సింగరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అఖిల భారత సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం నగరంలో పలు ట్రేడ్‌యూనియన్‌లు ఆధ్వర్యంలో బంద్ పాక్షికంగా జరిగింది. జాతీయ స్థాయిలో పది కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, ఉద్యోగ కార్మిక అసోసియేషన్ల ఈ కార్యక్రమంలో పాల్గొ న్నాయి. ఆయా సంఘాల నాయకుల పిలుపు మేరకు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని అన్ని ప్రాంతాల్లో ర్యాలీలు, ధర్నాలు నిర్వహిం చారు. బ్యానర్‌లు, ఫ్లెక్సీలు చూతబూని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అలాగే నగరంలోని పలు బ్యాంక్‌లు, తపాల శాఖ కార్యాలయాలు, ఎల్‌ఐసి కార్యాలయాలు తదితరాలు మూతపడ్డాయి. ఆయా కార్యాలయాలు ఎదుట ఉద్యో గ సంఘాలు ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ , ని రసన నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మి క వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, కార్మిక చట్టాల్లో మార్పులను ఉపసంహరించుకోవాలని, కాం ట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారు నినాదాలు చేశారు. బ్యాంకులను విలీనం చేయడాన్ని విరమించు కోవాలని, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ బంద్‌లో అంతా స్వచ్ఛందంగానే పాల్గొన్నా రు. ఆర్టీసీ కార్మికులు కూడా బంద్‌లో పాల్గొ నడంతో బస్సు రూట్లలో ఆర్టీసీ బస్సులు నిలి పివేశారు. దీంతో ప్రయాణీకులు అనేక ఇబ్బం దులు పడ్డారు. ఆర్టీసీ సర్వీసులు తిరగక పోవడంతో పలు ప్రాంతాలకు చెందిన వారు ఆటోలు, ఇతరత్ర వాహనాలను ఆశ్రయించా రు. దీంతో ప్రయివేటు వాహానాల్లో రద్దీ పెరి గింది. జగదాంబ జంక్షన్‌లో సీపీఎం ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించారు. మద్దిలపాలెంలో ఐఎన్‌టీయూసీ నాయకులు మోహన్ కుమార్ నేతృత్వంలో ధర్నా జరిగింది. అలాగే సీతమ్మధార ఆంధ్రాబ్యాంక్ ఎదుట బ్యాంక్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కార్యక్ర మాన్ని ఉద్దేశించి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ నర్సింగరావు మాట్లా డుతూ నరేంద్రమోడీ నేతృత్వంలో దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వం నిరంకుశ వైఖరితో వ్యవ హరిస్తోందన్నారు. కార్మికుల కోసం ప్రత్యేకం గా రూపొందించిన చట్టాలను సైతం అమలు చేయకుండా ప్రభుత్వం ఏకపక్షధోరణితో వ్యవ హరిస్తోందన్నారు. కార్మికులు అనేక పోరాటాలు సాగిస్తున్నప్ప టికీ, కేంద్రప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి నిరంకుశపోకడలకు నిదర్శన మన్నారు. ప్రజలు, ఉద్యోగులు, కార్మికులకు మేలైన పాలన అందించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణం గా వేతనాలు, ఇతరత్ర అలవెన్స్‌లు కల్పించడంలో ప్రభుత్వం విఫలమౌతోందన్నా రు. ప్రజా గ్రహానికి గురైన ఏప్రభుత్వం మను గడ సాధించలేవన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభు త్వం స్పందించి కార్మికులు, ఉద్యోగుల ప్రధా న డిమాండ్‌లను పరిష్కరించుకుంటే భవిష్య త్తులో సీపీఎం, సీఐటీ యూ, ఇతర కార్మిక సం ఘాలను కలుపుకొని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కా ర్యక్రమంలో సీఐటీయూ నాయకులు జగ్గు నా యుడు, వివిధ ట్రేడ్ యూనియన్‌లకు చెంది న నాయకులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గాజువాకలో...

పారిశ్రామికవాడలో కార్మికులు నిర్వహించ తలపెట్టిన సమ్మె ప్రశాంతంగా జరిగింది. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ సమ్మెకు పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా విశాఖ ఉక్కులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మెయిన్ గేట్ వద్ద కార్మికులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకుడు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని దుయ్యబట్టారు. అలాగే ప్రభుత్వరంగ పరిశ్రమల్ని ప్రవేటీకరించేందుకు యత్నిస్తున్నాయన్నారు. దేశవ్యాప్త సమ్మె కారణంగా దేశ వ్యాప్తంగా 20లక్షల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లుతుందన్నారు. ఉక్కులో కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 18000రూపాయలు కనీస వేతనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఉక్కు కార్మికులు అధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. అలాగే ఇన్సూరెన్స్ కంపెనీ ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వరంగ సంస్థ పరిధిలోని ఇన్సూరెన్స్ కంపెనీలకు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. అయితే సమ్మె ప్రభావం జనజీవన స్రవంతిపై ఎటువంటి ప్రభావం చూపలేదు.



భీమిలిలో ధర్నా చేస్తున్న వామపక్ష నేతలు



స్టీల్ ప్లాంట్ గేటు వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో మాట్లాడుతున్న నర్సింగరావు

9న డిగ్నిటీమార్చ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ముంబాయి నుండి ఢిల్లీ వరకు డిగ్నిటీ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్టు విశాఖ ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్ అధ్యక్షులు ఆర్.డి. సంపత్ ఒక ప్రకటనలో తెలిపారు.10 వేల కిలోమీటర్లు 200 జిల్లాలు, 24 రాష్ట్రాల్లో ఈ యాత్ర కొనసాగుతుందని (మహిళల గౌరవ యాత్ర) తెలిపారు. రాష్ట్రీయ గరీమా అభియాన్, విశాఖ ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్, వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ యాత్ర ఈ నెల 9 వ తేదీ బుధ వారం ప్రారంభమౌతుందన్నారు. ఈమేరకు ఉదయం 7 గంటలు నుండి ఆర్‌కే బీచ్‌లోని వైఎంసీఏ దగ్గర ప్రారంభిస్తామని ఈ యాత్రలో పెద్ద ఎత్తున యువతీ,యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వివేకానందనగర్‌లో వైసీపీ నాయకులు పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న వంశీకృష్ణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్‌తూర్పు నియోజకవర్గంలోని వివేకానందనగర్ సామాజిక భవనంలో వైఎస్‌ఆర్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం 'నిన్ను నమ్మను బాబు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని, తప్పుడు ప్రకటనలు, మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను తప్పుదోవపట్టించారన్నారు. ఇప్పటికైనా ప్రజలు తెలుసుకొని టీడీపీకి తగిన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పతివాడ రాజు, వైద్యోనారాయణరావు,వెంకటలక్ష్మీ, వరలక్ష్మీ, నాగేశ్వరరావు, రఘు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇగ్నోలో ప్రవేశానికి ఈ నెల 15 వరకు గడువు

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఇందిరా గాంధీ జాతీ య సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) ఈ విద్యా సంవత్సరంకు గాను అన్ని సర్టిఫికేట్, డిప్లమా,డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్టు వర్సిటీ ప్రాంతీయ సంచాలకులు ఎస్. రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరు తేదీ ఈ నెల 15 వ తేదీని తెలిపారు. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు యానాంలో నివసించే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష లేకుండా డిగ్రీ పాసైన ఎవరైనా మేనేజ్‌మెంట్‌డిప్లమాలు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. వీటికోసం విశాఖపట్నంలోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని గానీ,వివిధ కళాశాలల్లో ఉన్న ఇగ్నో అధ్యయన కేంద్రాలను గానీ సంప్రదించవచ్చునని తెలిపారు. ఇగ్నో అందించే డిగ్రీ (బి.ఏ., బి.కాం., బి.ఎస్.సి, బి.పి.పి) కోర్సులలో చేరే ఎస్.సి/ఎస్.టి. అభ్యర్థులకు ఫీజు రీయింబర్సుమెంట్ సదుపాయం ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీ లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని 0891-2511200/300/400 ఫోన్ నంబర్స్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

మోడీ నీకిది తగునా

- 10శాతం రిజర్వేషన్ల అమలులో అత్యవసర నిర్ణయం తగదు
- అత్యంత అవినీతిపరుడు జగన్‌మోహనరెడ్డి
- ఇప్పటికైనా జగన్ తీరు మార్చుకోవాలి
- మంత్రి గంటా శ్రీనివాసరావు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం,నూస్‌లీడర్: కేంద్రప్రభుత్వం తీసుకున్న అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్ అమలును స్వాగతిస్తున్నామని, అయితే అత్యవసరంగా రాజకీయ లబ్దికోసం కాకుండా ప్రజాసంక్షమం దృష్ట్యా అమలుచెయ్యాలని సుదీర్ఘ సమావేశాలు చేసి అనంతరం అమలుచెయ్యాలని రాష్ట్ర మానవవనరులశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు కేంద్రానికి సూచించారు. మంగళ వారం సర్క్యూట్ హౌస్‌లో మీడియా సమావేశం నిర్వమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆమోదం తెలిపి కేంద్రానికి పంపిన కాపురిజర్వేషన్ బిల్లుపై కనీసం స్పందించని కేంద్రం ఇప్పుడు అత్యవసరంగా ఈ నిర్ణయమేంటన్నారు. చట్టసభలో ఆమోదించిన విశాఖరైల్వేజోన్, ఏపీ ప్రత్యేకహోదా, కడప ఉక్కుఫ్యాక్టరీ తదితర అంశాలను పట్టివచుకోకపోవడం దారుణమన్నారు. అమరావతి నిర్మాణానికి రూ.1800కోట్లు ఇచ్చిన కేంద్రం గుజరాత్‌లో నిర్మించిన పటేల్ విగ్రహానికి మూడువేల కోట్లు ఇవ్వడంతో ఆంధ్రప్రదేశ్ పై మోడి చిత్తసుద్ది అర్ధమవుతుందన్నారు. ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహనరెడ్డి దేశంలో వున్న అత్యంత దనికులలో అయిదవ స్థానంలో వున్నట్లు అసోసియేషన్ ఫర్ డొమక్రెటిక్ సంస్థ ప్రకటించిందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,మహాత్మగాందీ ఇలా చాలామంది చేసిన పాదయాత్రలకు అర్ధం వుందని, కాని ఇప్పుడు జగన్మోహనరెడ్డి పాదయాత్ర కాళ్ళ,నోరు నొప్పి తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి గా, ప్రతిపక్షనేతగా జగన్ ని ఎన్నుకున్న ప్రజలకు ఏమిన్యాయం చేశాడని కనీసం అసెంబ్లీకి కూడా రావడంలేదని ఎద్దేవా చేశారు. జగన్మోహనరెడ్డి క్రిమినల్ మనస్తత్వంతో ఏగలేక 24మంది వైసీపీ ఎంఎల్‌ఏలు టీడీపీలో చేరారన్నారు. రాజకీయాలకు తగిన వ్యక్తి కాదని ఇప్పటికైనా వైఖరి మార్చుకోవాలని జగన్‌కి సూచించారు. ప్రభుత్వ తప్పుల్ని బాధ్యతాయుతంగా ఎత్తిచూపితే స్వాగతిస్తామన్నారు. జగన్మోహనరెడ్డి 2017 నవంబరు ఆరవతేదీన ఇడుపులపాయలో పాదయాత్ర ప్రారంబించి ఇప్పుడు ఇచ్ఛాపురంలో ముగిస్తున్నామని 3648కి.మీను 341 రోజులు నడిచామని చెబుతున్నారు. వాటిలో 47శుక్రవారాలు కోర్టుకు వెళ్ళారని, రెండు శుక్రవారాలు కోడికత్తి వ్యవహారం మొత్తం 49 రోజులు దుమ్మాకొట్టారన్నారు. ఇలాంటి నేరచరిత్ర కలిగినవ్యక్తి చంద్రబాబుపై అవినీతి పుస్తకం ఆవిష్కరించడం హేయమైన చర్యలన్నారు. 2008-09 లో కట్టినట్యాక్సుకు 2010-11 లో కట్టిన ట్యాక్సుకు 775రెట్లు తేడావుందని ఇంత ధనం ఎలావచ్చిందో చెప్పాలన్నారు. ఈకర్యాక్రమంలో ఎంఎల్‌ఏ వాసుపల్లి గణేష్‌కుమార్, స్వాతి కృష్ణారెడ్డి, బెడ్డేటి కాశివిశ్వనాదం, లాలం బాస్కరరావు పాల్గొన్నారు.

కులం లేని సమాజం రావాలి

- స్వచ్ఛందంగా ముందుకొచ్చినవారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- వీఐపీ ఫోరం ఆధ్వర్యంలో ర్యాలీ





విశాఖపట్నం,న్యూస్ లీడర్ కుళ్లిపోతున్న నేటి సమాజంలో కులాలు చిచ్చుపెరిగిపోతోందని, ఈ నేపథ్యంలో కులం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని వీఐపీ ఫోరం కన్వీనర్ అతిథి పిలుపు నిచ్చారు. ఈమేరకు అందరిలో చైతన్యం తీసుకు వచ్చేందుకు మంగళవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. కుల,మతాలను రద్దుచేయాలని, ఏ తరతమ్యాలు లేని మానవులుగా జీవించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమానుద్దేశించి అతిథి మాట్లాడుతూ పేదలైన అగ్రకులాలకే కాకుండా కులం వదులుకొన్న పేదలకు ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. కుల కార్పోరేషన్‌లు లేకుండా పబ్లిక్ కార్పోరేషను ఏర్పాటుచేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ హోంమంత్రిత్వశాఖ 41/2/57, 1 వ తేదీ, 1959 (డిసెంబర్ 17)కులం, మతం నింపవలసిన అవసరం లేదు అని జి.ఓ ఉందని తెలిపారు. తాను స్వచ్ఛందంగా కులం వదులుకోవడానికి సిద్ధమని తెలిపారు. దీనిద్వారా.కుల అహంకారం పోవాలని పిలుపునిచ్చారు. కులం లేని సమాజం కోసం ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. మంచి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమమని ప్రతీ ఒక్కరు మద్దుతు ఇవ్వాలని పలువురు పిలుపునిచ్చారు. కుల,మతాలు లేని సమాజం వచ్చినప్పుడు మన దేశం, ప్రజలు మరింత అభివృద్ధి చెందగలరని, ఈ నగ్న సత్యాన్ని గ్రహించాలని పలువురు కోరుతున్నారు. వీఐపీ ఫోరం సంఘ సంస్కరణకు నడుం కట్టి అతిథి నేతృత్వంలో యువత ధైర్యంగా ముందుకు వచ్చి జనంలో చైతన్యం తీసుకురావడం అభినందనీయమని పలువురు అంటున్నారు.

ముగింపుదశలో క్రీడా పోటీలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :వైజా గ్ జర్నలిస్టుల ఫోరం.. సిఎం ఆర్.. విస్జా ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న జర్నలిస్టుల క్రీడాసం బరాలు ముగింపు దశకు చేరుకున్నాయి. అథ్లటిక్స్, క్యారమ్స్, చదరంగం తోపాటు వివిధ కేట గిరిలలో పోటీలునిర్వహించగా పలువురు విజేతలుగా నిలిచారు. క్రికెట్ సెమీ ఫైనల్ మ్యాచ్ 10న పోర్టు స్టేడియంలో నిర్వహించనున్నట్టు విజెఎఫ్ అధ్య క్ష కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావు తెలిపారు. విజెఎఫ్ -ఎ, విస్జా, ఆంధ్రజ్యోతి, వీడియో జర్నలిస్టుల మధ్య సెమీ ఫైనల్ మ్యా చ్‌లు జరగనున్నాయన్నారు. 11న పోర్టుస్టేడియంలో ఫైనల్ మ్యాచ్ నిర్వ హించనున్నామన్నారు. అదేరోజు విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందచేస్తామన్నారు. ఇండోర్ గేమ్స్ విజేతలు వీరే

అథ్లటిక్స్---- 100మీటర్స్ రన్ (మెన్)

1. ఎల్.సతీష్ (ఆంధ్రప్రధ) ప్రధమ స్థానం, 2.) కె సాయి తరుణ్(ఎల్‌టైమ్స్)ద్వితీయ స్థానం, 3) ఆర్‌ఎస్ రాజు (ఎన్‌టివి) తృతీయ స్థానం, షార్ట్‌పుట్(మెన్)1) ఎల్ ముకేష్ (9.22) (ఆంధ్రప్రభ) 2) కె కిరణ్ (8.53)(ఈటీవీ) 3)కె సాయి తరుణ్(8.23)(ఎల్‌టైమ్స్)

లాంగ్‌జంప్ : 1) ఎల్ ముకేష్ (ఆంధ్రప్రభ 4.30) 2) ఎన్ రామకృష్ణ(విశాలాంధ్ర 3.87) 3) ఎల్ సతీష్ (ఆంధ్రప్రభ 3.71)

క్యారమ్స్ సింగిల్స్.,... 1)షరీఫ్ (మీడియా విజన్) ప్రధమ, 2) రవీంద్ర(ఎఐఆర్) ద్వితీయ 3) రామస్వాత్ (ఎఐఆర్)తృతీయ

మహిళావిభాగంలో....

షార్ట్‌పుట్ : 1)జె వరలక్ష్మి (వాజి) ప్రధమ, 2) సౌమ్య(డిసీ)ద్వితీయ, 3) సత్య(న్యూస్ 9)తృతీయ,


రన్నింగ్: 1) సత్య(న్యూస్9)ప్రధమ, 2)సురేఖ(డిసీ)ద్వితీయ, 3) సుజాతమూర్తి (ఎంటీవీ) తృతీయ,

లాంగ్‌జంప్ : సత్య (న్యూస్-9)ప్రధమ, 2) సురేఖ(డిసీ)ద్వితీయ, 3) సౌమ్య(డిసీ) తృతీయ,

క్యారమ్స్ సింగిల్స్ : సౌమ్య(డిసీ)ప్రధమ, కృష్ణవేణి (ఎసీటీ) ద్వితీయ, జె వరలక్ష్మి (వాజి)తృతీయ,

షటిల్ బ్యాండ్మింటన్ : సౌమ్య (డిసీ)ప్రధమ, సురేఖ (డిసీ)ద్వితీయ, **ఛెస్** : ఆశ (99న్యూస్) ప్రధమ, కృష్ణవేణి (ఎసీటీ) ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

అగ్రవర్ణపేదలకు 10శాతం రిజర్వేషన్ పట్ల హర్షం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ అగ్రవర్ణపేద ప్రజలకు 10 శాతం రిజర్వేషన్‌లను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల శ్రీ గాయత్రీ వెల్ఫేర్ అండ్ కల్చరల్ యూత్ అకాడమీ అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత ఆర్.రవికుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సమాజంలో ఆర్ధికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేద ప్రజల కు ప్రధానమోడీ సంక్రాంతి కానుకగా ఇచ్చా రన్నారు. 10శాతం విద్య, ఉద్యోగాల్లో రిజర్వే షన్లు కల్పించడం వలన అనేక మంది లబ్ధిపొందుతారని అన్నారు. ఆర్టికల్ 15,16 లను సవరణ చేసి ఈ బిల్లు తేవడం ప్రధాన మోడీ సాహసోపేతమైన నిర్ణయంగా అభివర్ణించారు. అన్ని పార్టీలు వారు ఈ బిల్లుకు మద్దత్తు ఇచ్చి అగ్రవర్ణ పేదలను ఆదుకోవాలని అన్నారు. ఈ రిజర్వేషన్ అర్హత 8 లక్షలు లోపు ఆదాయ పరిమితని, 5 ఎకరాలు లోపు భూమి, 1000 చదరపు అడుగుల ఇం టి స్థలం వున్నవారికి కూడా అర్హులుగా నిర్ణయిం చడం అభినందనీయమ న్నారు. ఈబిల్లును రాజ్యాంగ సవర ణను ఉభయ సభల్లో మద్దత్తు ఇవాలని అన్ని రాజకీయపార్టీలవారికి విజ్ఞప్తి చేశారు. అగ్రవర్ణ విద్యార్ధులు, ఉద్యోగులకు ఈ రిజర్వేషన్ ఎంతో ఊరటని చ్చిందన్నారు.

పంచాంగం
శ్రీ విళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
శుక్ల పక్షం

తదియ మ. 2-40 వరకు
ధనిష్ట రా. 2-48 వరకు
వర్జ్యం లేదు
దు.ము. ప. 11-37 నుండి
12-34 వరకు రా.కా : ప.11-59
నుండి 1-36 వరకు

గాల్లో గ్లాస్

అంతా అయోమయం.. పవన్ కల్యాణ్ రాజకీయం ఇప్పుడు క్రాస్ రోడ్స్‌లో నిలుస్తోంది. అటువైపు చూస్తే రెండునెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. ఇటు వైపు చూస్తే ఇప్పటికీ జనసేనకు ఒక రూపం రాలేదు. క్షేత్రస్థాయిలో బలపడటం సంగతలా ఉంచితే.. ఏపీలో కనీసం చెప్పుకోగదగిన స్థాయిలో కూడా జనసేనకు ఇన్‌చార్జిలు లేరు. కొన్ని నియోజకవర్గాలకు ఉన్నా.. వాళ్ల కథలేంటో స్థానికులకు బాగాతెలుసు. ఇంతలో.. చంద్రబాబు నాయుడి పొత్తు పిలుపు! పొత్తులేదు.. అని పవన్ అంటున్నా.. ఎందుకో ఇంకా పూర్తిగా నమ్మకం కలగడంలేదు. ఒకరకంగా చూస్తే.. పవన్ కల్యాణ్ చేతులు ఎత్తేసినట్టే అని, వచ్చే ఎన్నికల్లో పోటీచేసే నమ్మకాలు కూడా లేవనే మాట వినిపిస్తోంది. మొన్నటి వరకూ ముఖ్యమంత్రిని అవుతానని ప్రకటించుకున్న పవన్ కల్యాణ్.. గట్టిగా పోటీలో నిలిచే పరిస్థితి కూడా లేకపోతే! అది చేతులు ఎత్తేయడమే కదా! పార్టీ పెట్టి ఐదు సంవత్సరాలు అయిపోయాయి. పెద్ద పెద్దమాటలు, పెద్ద పెద్ద ఆశయాలు, పెద్ద పెద్ద వాళ్ల పేర్లు.. ఇవన్నీ వినిపించాయి పవన్ కల్యాణ్ నుంచి. అయితే పవన్ రాజకీయంలో మాత్రం ఆ ధాటిలేదు. పేరు గొప్ప ఊరుదిబ్బ అన్నట్టుగా సాగుతోంది వ్యవహారం. ఐదేళ్లు ఎలాగోలా గడిపేశాడు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి. పవన్ కల్యాణ్ ఇప్పుడు మళ్లీ సమాధానం ఇవ్వాలి! లాంటి నేపథ్యంలో పవన్ పలు ఆప్షన్లను పరిశీలించినట్టుగా తెలుస్తోంది. అసలు ఈసారి ఎన్నికల్లో పోటీనే చేయకపోవడం.. ఇదే పవన్ కల్యాణ్‌కు ఉన్న ఫస్ట్ ఆప్షన్ అనేమాట వినిపిస్తోంది. టార్గెట్ 2024 అంటూ పవన్ కల్యాణ్ ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవడానికే మొదట ప్రాధాన్యతను ఇచ్చాడని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు తలపడితే.. ఆ పోరులో ఎవరో ఒకరు ఓడతారు, ఓడేవాళ్ల ప్లేస్‌ను తను భర్తీ చేస్తానంటూ.. ఎన్నికల తర్వాత మళ్లీ కొత్త రాజకీయం మొదలుపెట్టాలి అనేది పవన్ మొదటి ఆలోచనగా తెలుస్తోంది. అయితే దీనంత పేలవమైన ఆలోచన మరోటిలేదు. ప్రాక్టికల్‌గా ఇది వర్కవుట్ అయ్యేదికాదు. ఇక రెండో ఆప్షన్.. ఏవో కొన్ని అసెంబ్లీ స్థానాల మీద కాన్సన్ ట్రేట్‌చేసి.. అభ్యర్థులను పోటీలో నిలపడం. అయితే పవన్ రాజకీయ ప్రతిభ కనీసం ఆ నియోజకవర్గాల్లో అయినా జనసేనను విజేతగా నిలుపుతుందా? అనే అనుమానాలను ఆయనలోనే జనరేట్ చేసినట్టుగా తెలుస్తోంది. అలాగే ఫండ్స్ కొరత కూడా పవన్‌ను భయపెట్టింది. అసలు పోటీలో లేకపోవడం, ఏవో కొన్ని స్థానాల్లో సొంతంగా పోటీచేయడం.. ఈ రెండు ఆప్షన్ల తర్వాత పవన్ ముందుకు ఇప్పుడు మూడో ఆప్షన్ వచ్చింది. అదే చంద్రబాబుతో పొత్తు! అసలు పోటీ చేయకపోవడం, సొంతంగా పోటీచేసి చిత్తు అయిపోవడం కన్నా.. చంద్రబాబు ఇచ్చే ఫండ్స్‌తో, ఇచ్చే సీట్లతో పోటీలో పవన్ నిలవవచ్చు. కానీ అలా చేయడానికి పవన్‌కే భయమేస్తోంది. బాబుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది.

రాజనీతిని మరచిపోతున్నారా...!!

ప్రధాని నరేంద్ర మోదీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడిపై విమర్శల దాడికి దిగు తున్నారు. ఎన్నో రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు రాజ్యమే లుతున్నా మోదీ దృష్టంతా ఏపీపైనే ఉన్నట్లు కనపడు తోంది. ఇటీవల కాలంలో చంద్రబాబుపై మోదీ దూకు డు పెంచడానికి కారణమేంటి? ఒక ప్రధాని హోదాలో చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలకు దిగడానికి రాజకీయ కారణాలా? వ్యక్తిగత వైరుధ్యాలా? అన్న చర్చజరుగుతోంది. నిజానికి ఒడిశాలో నవీన్ పట్నా యక్, తెలంగాణలో కె.చంద్రశేఖర్ రావు, పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ, కర్ణాటకలో కుమారస్వామి వంటి ప్రాంతీయ పార్టీ నేతలు ఆ రాష్ట్రాలను ఏలుతు న్నారు. కానీ వారెవరిపై చేయని వ్యక్తిగత విమర్శలకు చంద్రబాబునాయుడిపై దిగుతున్నారు. దీనికి అనేక కారణాలు చెప్పుకోవచ్చు. తొలుత మిత్రుడుగా ఉన్న చంద్రబాబు ఎన్నిలక సమయానికి వచ్చేసరికి ప్లేటు ఫిరాయించాడని మోదీ భావిస్తున్నారు. ఎన్డీఏ నుంచి వైదొలగడమే కాకుండా ధర్మపోరాట దీక్షల పేరిట మోదీపై చంద్రబాబు సైతం వ్యక్తిగత విమర్శల దాడి చేస్తున్నారు. మోదీని నియంత అన్నారు. ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించారన్నారు. ఇలా వరుస విమర్శలు చేస్తున్న చంద్రబాబును కట్టడి చేయాలన్న ఆలోచనతోనే మోదీ చంద్రబాబుపై ప్రతిదాడికి దిగుతున్నారన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

ఒక ముఖ్యమంత్రి పై అవినీతి ఆరోపణలు చేయడం సహజం. ఏపీలో అవినీతి రాజ్యమేలుతుందని మోదీ విమర్శలు చేయడాన్ని పెద్దగా ఎవరూ తప్పుపట్ట లేదు. అది రాజకీయ విమర్శే. కానీ తాజాగా చంద్ర బాబుపై వ్యక్తిగత విమర్శలు చేశారు. తన కుమారుడి భవిష్యత్ కోసమే చంద్రబాబు సామాన్యుల పిల్లల భవిష్యత్తును తాకట్టు పెడుతున్నారని మోదీ ఆరోపిం చడం సంచలనమే. కుమారుడు లోకేష్ ఎదుగుదల కోసమే రాష్ట్రాన్ని అస్తమింపచేస్తున్నారని మోదీ తీవ్రం గానే విమర్శించారు. చంద్రబాబు రెండుసార్లు ఎన్టీరామారావును మోసగించారని అనడాన్ని కూడా ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇటు తెలంగాణలో కేసీఆర్ కూడా వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తున్న వారే. కర్ణాటకలోనూ దేవెగౌడ కుమారుడిగానే కుమా రస్వామి ఎదిగారన్న సంగతి తెలిసిందే. వీరిని కాదని చంద్రబాబును మాత్రమే టార్గెట్ చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. చంద్రబాబు ఇటీవల కాంగ్రెస్ కూటమి ఏర్పాటుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్‌తో కలసి ఆయన తెలంగాణ ఎన్నికల్లో కూడా పోటీ చేశారు. మమత బెనర్జీ, మాయావతి, అఖిలేష్ యాదవ్ లతో సమావేశమై మోదీ వ్యతిరేక కూటమి ఏర్పాటుకు చంద్రబాబు ప్రయత్ని స్తున్నారు. అందుకే చంద్రబాబు అవినీతిని, మోసగారితనాన్ని జాతీయ స్థాయిలో ఎండగట్టాలన్నదే మోదీ యోచన. చంద్రబాబు విశ్వసనీయత లేని వ్యక్తిగా ముద్ర వేయాలన్నది మోదీ వ్యూహంగా కన్పిస్తోంది. దేశంలో



ఏ ప్రాంతీయ పార్టీ చంద్రబాబు మాటల మాయలో పడికూడదనే మోదీ ఈరకమైన మాటల దాడికి దిగారంటున్నారు రాజకీయ పరిశీలకులు. మొత్తం మీద చంద్రబాబు మోదీకి మాత్రం టార్గెట్ అయినట్లే కన్పిస్తోంది. మరోవైపు చంద్రబాబు కూడా మోదీ విషయంలో ఏమాత్రం తగ్గకూడదని నిర్ణయించుకున్నారు. నిజానికి దేశంలో ఇపుడు ఉన్నది సమాఖ్య వ్యవస్థ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబంధాలు ఉండాలి. అక్కడ ఏ పార్టీ అయినా, ఇక్కడ ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా ప్రజలకు ఇబ్బందికలగ కూడదు. ఈ గీతను ఎవరూ దాటకూడదు, కానీ, చంద్రబాబు, మోదీ విషయానికి వస్తే మాత్రం ఇద్దరూ పరిధిని దాటి చాలా ముందుకు వెళ్లిపోయారనే చెప్పాలి. నాలుగేళ్ల పాటు ఇద్దరూ కలసి కాపురం చేసి ఇపుడు విడిపోయి శత్రువుల కంటే కూడా ఘోరంగా ఎత్తులు పై ఎత్తులు వేసుకుంటున్నారు. ఈ ఇద్దరూ ఉన్నత పదవులలో ఉన్నా కూడా రాజకీయాలనే పరమా వధిగా చేసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఓ స్థాయికి వెళ్లిన తరువాత రాజనీతిని అనుసరించాలి. గతంలో ప్రధానిగా వాజ్‌పేయి ఉన్నపుడు రాజనీతిని చక్కగా పాటించారు. అంతేకాదు, రాజధర్మాన్ని కూడా ఆయన సక్రమంగా నెరవేర్చారు. ఆయన పాలనాకాలంలో ఎన్నో రాష్ట్రాలలో విభిన్నమైన పార్టీలు పాలన చేసేవి. కానీ, వాజ్‌పేయి ఎపుడూ ఎవరినీ తూలనాడలేదు, పరాయి పక్షంగా చూడలేదు. అంతటి విశాల హృదయంతో జాతి హితమే కాంక్షించి మెలిగారు. ఇక, చంద్రబాబు విషయానికి వస్తే కూడా గతంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రుల మాదిరిగా ఆయన కేంద్రంలో సత్సంబంధాలను నెరపలేకపోతున్నారనిపిస్తోంది. కేంద్రంలో వీపీ సింగ్ ప్రభుత్వం ఉన్నపుడు ఏపీలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అయినా సరే నాటి ముఖ్యమంత్రులు గిల్లికజ్జాలు పెట్టుకోలేదు. ప్రతీదానికీ వీధినపడలేదు, పేచీలూ పెట్టలేదు, కానీ, బాబు ధోరణి దానికి భిన్నంగా ఉంటోంది. ధర్మపోరాట దీక్షల పేరుతో ప్రధానిని దారుణంగా ఆయన విమర్శలు చేస్తున్నారు. వ్యక్తిగత విమర్శలకు కూడా పోతున్నారు. ఇది మంచి విధానం కాదని మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు వంటి వారు కూడా అంటున్నారు. పక్కన ఉన్న ఒడిషా ముఖ్యమంత్రి కానీ, కర్నాటక, తెలంగాణా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు కానీ ఈ విధంగా రోడ్డున పడలేదు,బీజేపీ అంటే వారికి కూడా రాజకీయ వైరం ఉంది, కానీ, వారు ప్రధానిని బజారుకు ఈడ్వలేదు, సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ ముందుకు సాగుతున్నారు. ఏపీలో చంద్రబాబు దానిని తప్పారు కనుకనే అక్కడ మోదీ కూడా గీత దాటారనుకోవాల్సివస్తోంది. మొత్తం మీద ఈ ఇద్దరు నాయకులు చేసుకుంటున్న విమర్శలు ఇపుడు ఆ ఉన్నతమైన రాజ్యాంగ పదవులకు కళంకం తెచ్చేలా కనిపిస్తున్నాయి.


నిజానికి దేశంలో ఇపుడు ఉన్నది సమాఖ్య వ్యవ స్థ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సంబం ధాలు ఉండాలి. అక్కడ ఏ పార్టీ అయినా, ఇక్కడ ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా కూడా ప్రజలకు ఇబ్బం దికలగకూడదు. ఈ గీతను ఎవరూ దాటకూడదు, కానీ, చంద్రబాబు, మోదీ విషయానికి వస్తే మాత్రం ఇద్దరూ పరిధిని దాటి చాలా ముందుకు వెళ్లిపోయా రనే చెప్పాలి. నాలుగేళ్ల పాటు ఇద్దరూ కలసి కాపురం చేసి ఇపుడు విడిపోయి శత్రువుల కంటే కూడా ఘోరంగా ఎత్తులు పై ఎత్తులు వేసుకుంటున్నారు. ఈ ఇద్దరూ ఉన్నత పదవులలో ఉన్నా కూడా రాజకీయా లనే పరమావధిగా చేసుకున్నట్లుగా కనిపిస్తోంది. ఓ స్థాయికి వెళ్లిన తరువాత రాజనీతిని అనుసరించాలి. గతంలో ప్రధానిగా వాజ్‌పేయి ఉన్నపుడు రాజనీతిని చక్కగా పాటించారు. అంతేకాదు, రాజధర్మాన్ని కూడా ఆయన సక్రమంగా నెరవేర్చారు. ఆయన పాలనాకా లంలో ఎన్నో రాష్ట్రాలలో విభిన్నమైన పార్టీలు పాలన చేసేవి. కానీ, వాజ్‌పేయి ఎపుడూ ఎవరినీ తూల నాడలేదు, పరాయి పక్షంగా చూడలేదు. అంతటి విశా ల హృదయంతో జాతి హితమే కాంక్షించి మెలిగారు. ఇక, చంద్రబాబు విషయానికి వస్తే కూడా గతంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రుల మాదిరిగా ఆయన కేంద్రంలో సత్సంబంధాలను నెరపలేకపోతున్నారని పిస్తోంది. కేంద్రంలో వీపీ సింగ్ ప్రభుత్వం ఉన్నపుడు ఏపీలో కాంగ్రెస్ అధికారంలో ఉంది.

కల్యాణ కారకం

శివదర్శనం ముక్తిదాయకం. శివనామం కళ్యాణ కారకం. 'శం' అంటే మేలు అని అర్థం. 'కర' అంటే కూర్చువాడని అర్థం. ఎల్లరకూ మేలుచేయువాడు కాబట్టి 'శంకరుడయ్యాడు'. శివ శబ్దం మంగళం, శాంతి, శుభం, క్షేమం అనే అర్థాలనిస్తుంది. 'శివ' శబ్దంలో, 'శం' అంటే నిత్య సుఖము, ఆనందము. 'ఇ' కారము పరమ పురుషుడు. 'వ'కారము- అమృత స్వరూపిణి అయిన 'శక్తి'. ఈ ముగ్గురి సమ్మేళనమే అనగా ఆనందమయమైన శివశక్తి సంయోగమే శివ శబ్దార్థము. శివుడు శక్త్యాత్మకుడు. అర్ధనారీశ్వరుడు. మహాశివరాత్రి పగటి భాగాన్ని శకిస్వరూపంగాను, రాత్రి భాగాన్ని శివ స్వరూపంగాను పెద్దలు వ్యవహరిస్తారు. శివతత్త్వంలో శివ, రుద్ర, ఈశ్వర అనే పేర్లు ప్రధానమైనవి. రుద్ర అనే శబ్దానికి దుఃఖ నివారకుడుఅని, శివ అంటే మంగళకరుడని, ఈశ్వర అంటే సర్వనియామకుడని అర్థాలు ఉన్నాయ.

లింగాభిషేకాలు

లింగోద్భవంలో సమయంలోనే కాదు ప్రతిరోజు శివభక్తులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, పూజ లు నిర్వహిస్తారు. చిత్తం శివుని మీద ఉంచి శ్రద్ధతో మనస్సనే పూవును స్వామికి సమర్పించి పూజచేస్తే చాలు శివుడు కరుణిస్తాడు. కాని ఎవరికి నచ్చినట్లు వారు శివపూజ చేయవచ్చు. శివపూజ: ఉమ్మెత పూలతో పూజిస్తే పుత్రప్రాప్తి , జాజి పూలతో పూజిస్తే వాహన ప్రాప్తి, తుమ్మి పూలతో పూజిస్తే మోక్ష ప్రాప్తి, నందివర్ధనంతో పూజిస్తే సౌందర్య ప్రాప్తి, నువ్వు పూలతో పూజిస్తే యవ్వన ప్రాప్తి, గన్నేరు పూలతో పూజిస్తే శత్రునాశనం, శిరీష పుష్పాలతో పూజిస్తే సంతోషం కలుగుతుందని శాస్త్ర వచనం. శివలింగా భిషేకం: ఇవి పరమప



విత్రాలు. వజ్ర లింగం, మరకత లింగం, పద్మరాగ లింగం, స్పటిక లింగం లాంటి వాటికి చేసే లింగాభిషేకాలు సకల వాంఛలను నెరవేరు స్తాయని పెద్దలు చెప్తారు. ప్రతి పనిని ఈశ్వ రార్పణం చేసి చేస్తే ఫలితమే శివుడే నిర్ణయస్తాడు. శివుడే కర్తకర్మక్రియగా ఉంటూ శివుడే సర్వవేళలా సర్వావస్థల యందు తన భక్తులను తాను కాపాడుకొంటాడు.

⌘ ⌘

**ఏ మంచిని,
ఏ నమ్మకాన్ని
ఏ స్నేహాన్ని ఏ ప్రేమని
నువ్వు ఇతరుల నుండి
ఆశిస్తున్నావో..
అవి ముందుగా
నీ నుండే
ప్రారంభం కావాలి**

⌘ ⌘

దిన ఫలాలు

బుధవారం 9-1-2019

మేషం: బంధుమిత్రుల రాక సంతోషం కలిగిస్తుంది. విలువైన గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

వృషభం: ప్రాధాన్యత లేని బాధ్యతను స్వీకరించాల్సి వస్తుంది. వ్యక్తిగత అవసరాలను దృష్టిలో ఉంచుకొని నడచుకుంటారు. విందువినోద కార్యక్రమాలకు దూరంగా ఉంటారు.

మిథునం: లలితకళల పట్ల ఆసక్తి కనబరుస్తారు. అపోహలను రూపుమాపే ప్రయత్నాలు చేస్తారు. విలాస వస్తువులను కొనుగోలు చేస్తారు. ఆత్మీయులతో సంభాషణలు సాగిస్తారు.

కర్కాటకం: సమస్యలు శ్రుతిని మించి రాగాన పడకుండా జాగ్రత్తలు వహిస్తారు. సాహసోపేత నిర్ణయాలను తీసుకుంటారు. ఉన్నతాధికారులతో చాకచక్యంగా వ్యవహరిస్తారు.

సింహం: మధ్యవర్తి వ్యవహారాలు, రాయబారాలు, చర్చాగోష్టులను సాగిస్తారు. ప్రకృతివైద్యం పట్ల మక్కువ చూపుతారు. క్షణం తీరిక లేకుండా కాలాన్ని గడుపుతారు.

కన్య: ఋణ భారం తగ్గించుకోవడానికి చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. వ్యక్తిగత ప్రతిష్టను పెంపొందించుకోవడానికి ప్రాధాన్యత ఇస్తారు. నూతన ఉద్యోగావకాశాల సూచన.

తుల: మేలు కలిగించే సంఘటనలు చోటు చేసుకుంటాయి. పనులలో వేగం కనబడుతుంది. క్లిష్టమైన సమస్యలకు కూడా పరిష్కార మార్గాలు లభిస్తాయి. స్వల్ప ధనలాభ సూచన.

వృశ్చికం: ఆర్థిక వనరులకు అనుకూలమైన మార్గాలు లభిస్తాయి. జీవితభాగస్వామి సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. రాజకీయాలు ఆకర్షిస్తాయి.

ధనుస్సు: ఉద్యోగాభివృద్ధికి కొత్త మార్గాలను అవలంభిస్తారు. బహుమతులను ఇచ్చిపుచ్చుకుంటారు. న్యాయపరమైన అంశాలలో విజయం సాధిస్తారు.

మకరం: ఆశించిన ఋణాలు లభిస్తాయి. మిత్రులతో కలిసి కష్టసుఖాలు చెప్పుకుంటారు. విదేశీ ప్రయాణాలు వ్యవహారాలలో పురోభివృద్ధి ఉంటుంది.

కుంభం: మానసిక ప్రశాంతత కోసం వినోద కార్యక్రమాలపైన దృష్టిని సారిస్తారు. నూతన గ్రంథపఠనం చేస్తారు. స్తంభించిన అమ్మకాలలో కదలిక ఏర్పడుతుంది.

మీనం: విహారయాత్రలు చేస్తారు. ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేస్తారు. ఇరువర్గాల వాదనలను విని నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

బ్రిటన్‌కు భారత సేవాధికారి!



ఒకప్పుడు బ్రిటన్‌కు భారత సేవాధికారిగా విజయలక్ష్మి పండిట్ పనిచేశారు. ఆ తరువాత అంతటి పేరు ప్రఖ్యాతలు గల పదవికి ఇప్పుడు మరో మహిళ ఎంపికయింది.

అరవై యేండ్ల రుచి ఘనశ్యామ్ భారత విదేశీ సేవాధికారి పదవికి నియమితులయ్యారు. బ్రిటన్‌కు భారతదేశ హై కమిషనర్ మొదటి మహిళగా విజ యలక్ష్మి పండిట్ పని చేశారు. ఆ తరువాత పదవిని చేజిక్కించుకున్న రుచి ఘనశ్యామ్ రెండవ మహిళగా పేరు సంపాదించుకున్నారు. ఈ 2016 డిసెంబర్‌లో వై.కె సిన్హా సేవాధికారిగా పనిచేసి అక్టోబర్ 31న పదవీ విరమణ చేశారు.

లండన్‌లో 27న రుచి పదవీ బాధ్యతల్ని స్వీకరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో జరిగిన కామన్‌వెల్త్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ సమావేశంలో అధికారిక ప్రతినిధినిగా భాగస్వాములయ్యారు. దీనికి ముందు ఎంఈఏలో ఉమ్మడి కార్యదర్శి, అదనపు కార్యదర్శిగా పనిచేశారు. 2008 నుంచి 2011 వరకు భారతదేశ శాశ్వత మిషన్ మంత్రిగా సేవలందించారు. 2000 నుంచి 2004 వరకు ఢిల్లీలో డైరెక్టర్‌గా పనిచేశారు. అంతే కాకుండా ఆమె ఇస్లామాబాద్‌లోని భారతదేశ హైకమిషన్ కౌన్సిలర్‌గా కూడా సేవలందించారు. ఈ పదవితో మున్ముందు ఎన్నో పనులు సమకూరుస్తూ సమాజానికి సేవ చేస్తానని రుచి ఘనశ్యామ్ చెబుతున్నారు.

చరిత్రలో - జనవరి-9

ప్రవాస భారతీయుల దినోత్సవం. 1915 లో మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి భారత్‌కు తిరిగివచ్చిన ఈ తేదీని, 2003 నుండి ప్రభుత్వం అలా జరుపుతున్నది.

1922 : నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడుహరగోవింద్ ఖురానా జననం (మ.2011).

1934 : భారతీయ నేపథ్య గాయకుడు మహేంద్ర కపూర్ జననం (మ.2008).

1965 : భారతీయ సినిమా దర్శకురాలు, నటి మరియు కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ జననం.

1968 : వెస్ట్ఇండీస్‌కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు జిమ్మీ ఆడమ్స్ జననం.

1969 : మొదటి ప్రత్యేక తెలంగాణా ఉద్యమము ప్రారంభమైనది.

1982 : భారత శాస్త్రవేత్తల బృందం మొదటిసారి అంటార్కిటికాను చేరింది.

1985 : ప్రముఖ తెలంగాణ జానపద గీత రచయిత, గాయకుడు మిట్టపల్లి సురేందర్ జననం.


2009 : ప్రపంచ తెలుగు సమాఖ్య 8వ ద్వైవార్షిక సమావేశాలు విజయవాడలో ప్రారంభమయ్యాయి.



హరగోవింద్ ఖొరానా (9 జనవరి 1922- 9 నవంబర్ 2011) భారతీయ సంతతికి చెందిన, నోబెల్ బహుమతి పొందిన ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞుడు. 1922 జనవరి 9న అవిభక్త భారతదేశములోని పంజాబ్ రాష్ట్రమునకు చెందిన రాయపూరు అను గ్రామములో జన్మించాడు (ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్నది). తండ్రి పన్నులు వసూలు చేసే గ్రామ పట్వారి. అయిదుగురి సంతానములో చివరి వాడు. తొలుత తండ్రి శిక్షణలోను, తదుపరి ముల్తాన్‌లో దయానంద్ ఆర్య విద్యా ఉన్నత పాఠశాల లో చదివాడు. పంజాబ్ విశ్వవిద్యాల యము, లాహోర్ (ప్రస్తుతం పాకిస్తాన్) 1943లో మరియు 1945లో పట్టాలు పొందాడు. లివర్ పూల్ విశ్వవిద్యాలయములో 1945 నుండి 1948 వరకు శాస్త్ర పరిశోధనలు చేసి పట్టా పొందాడు. తదుపరి రెండు సంవత్సరములు స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్లో పరిశోధనలు సాగించాడు. 1951-52లో విశ్వవిఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ ములో మాంసకృత్తులు, న్యూక్లిక్ ఆమ్లములకు సంధిం చిన పరిశోధన మొదలు పెట్టాడు. 1952లో కెనడాలోని బ్రిటిష్ కొలంబియా (వ్యంకూవర్) విశ్వవిద్యాలములో చేరాడు. అటు పిమ్మట 1960లో అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వ విద్యాలములో (మ్యాడిసన్) ఆచార్యునిగా చేరాడు. 1970లో ప్రతిష్ఠాత్మకమైన మశా చుసెట్స్ సాంకేతిక సంస్థలో రసాయనశాస్త్ర ఆచార్య నిగా చేరాడు. 2007లో పదవీవిరమణ చేశాడు.

మహాభారతం

నువ్వు తక్కువ తిన్నావా? భూరిశ్రవసుని శిరస్సు నువ్వు ఖండించలేదా? ఎందుకెందుకని వూరుకుంటుంటే రెచ్చిపోతున్నావు. మంచిది కాదు! తలచుకున్నానంటే నీ శిరస్సు నేల మీద బొంగరంలా తిరుగుతుంది. వూరుకో" అన్నాడు ధృష్టద్యుమ్నుడు. సాత్యకిని తర్జనితో బెదిరించాడు. ఆ బెదిరింపుకి కళ్ళెర్రజేసుకుని గదాయుధాన్ని అందుకున్నాడు సాత్యకి. "మాటలతో కాదు, చేతలతోనే నీ అంతు చూడాలి. ఈ గదాఘాతంతో నిన్ను చీల్చి చెండాడకపోతే నేను నేను కాదు" అంటూ విసురుగా ధృష్టద్యుమ్నుని మీదకి వస్తోన్న సాత్యకిని చూశాడు కృష్ణుడు. అతన్ని అడ్డుకోమని భీమునికి కేకేసి చెప్పాడు. అంతే! సాత్యకిని గట్టిగా పట్టుకున్నాడు భీముడు. ఆరడుగులు వెనక్కి లాగాడు. అయినా నిలవక గింజుకుంటోన్న సాత్యకిని సమీపించాడు సహదేవుడు. "మనలో మనకి ఈ ఆగ్రహావేశాలు న్యాయమా చెప్పండి! శాంతించండి" బ్రతిమలాడాడు. "నువ్వేమీ బతిమలాడకు సహదేవా! భీమసేనా! సాత్యకిని వదిలేయ్! ఈవేళ తనో నేనో తేలిపోవాలి. నన్ను భూరిశ్రవసుడు అనుకుంటు న్నాడు కాబోలు" మును ముందుకొచ్చాడు ధృష్టద్యుమ్నుడు. అతన్ని అడ్డుకున్నాడు కృష్ణుడు. అప్పుడు కల్పించుకున్నాడు ధర్మరాజు. "చిన్నవారయినా అందరికీ చేతులెత్తి దణ్ణం పెడుతున్నాను! జరిగిందేదో జరిగిపోయింది! వదిలేయండి! తక్షణ కర్తవ్యం ఆలోచించండి" అన్నాడు. దాంతో అంతా ఎవరి తప్పును వారు తెలుసుకున్నారు. ఆవేశాలు అణచుకున్నారు. యుద్ధానికి సన్నద్ధమయ్యారు. కౌరవ పాండవ సైన్యాలు మహాసాగరాల్లా ఒకదానితో ఒకటి తలపడ్డాయి. ఘోర సంగ్రామం ప్రారంభమయింది. ద్రోణాచార్యుని తుదముట్టించామన్న ఆనందంతో పాండవులు, మహాబలశాలి అశ్వత్థామ తమ వైపున ఉన్నాడన్న ధైర్యంతో కౌరవులు యుద్ధంలో ముందుకు కురికారు. దుర్యోధనుని



అశ్వత్థామ నారాయణాస్త్ర ప్రయోగం

సమీపించాడు అశ్వత్థామ. "సుయోధనా! అబద్ధంతో నా తండ్రి ప్రాణాలు హరించి బతికి బట్టకడతాననుకుంటున్నాడేమో ఆ ధర్మరాజు. కట్టనివ్వన్నేను. ఇదిగో ఇదే నారాయణాస్త్రం. దీన్ని ప్రయోగిస్తున్నాను చూస్కో! మహా యోధులంతా ఎలా తుత్తునియలు అయిపోతారో, సైన్యం ఎలా చెల్లాచెదురై పరుగులుదీస్తుందో గమనించు! ఆనందించు" అని నియమ నిష్ఠతో అభిమంత్రించిన నారాయణాస్త్రాన్ని పగవారిపై ప్రయోగించాడు అశ్వత్థామ.

అంతే! ఆ మహాస్త్ర మహిమ ఏమోగాని భూగోళం విపరీత వేగంతో పరిభ్రమించింది. సూర్యుడు వెలవెల పోయాడు. దిక్కులన్నీ అల్లల్లాడిపోయాయి. ఆకాశం వజవజా వణికిపోయింది. పెద్ద పెద్ద పర్వతాలన్నీ ఎగిరెగిరి పడ్డాయి.

సముద్రాలన్నీ చెలియలికట్టలు దాటేశాయి. వినువీధిలో పిడుగుల పెనుఘోష చెలరేగింది. గగనాంగణంలో ప్రవేశించిన నారాయణాస్త్రం భల్లం, క్షురం, అర్ధచంద్రం ఆదిగా గల రకరకాల బాణాల రూపంలో వేల కొలది మహాగ్ని జ్వాలలతో పాండవేయుల సైన్యాలన్నిటా యథేచ్ఛగా విజృంభించింది. దాని వైపు కన్నెత్తి చూడలేని పాంచాల-పాండవేయ సైన్యాలు ఘోరార్తనాదాలతో చెల్లాచెదురై వెనుతిరిగి పరుగుదీశాయి. ఆ బీభత్సాన్ని గమనిస్తూ అర్జునుడు చూస్తూ వూరుకున్నాడు. కృష్ణుడు కూడా అచేతనంగా నిలబడ్డాడు. వారిద్దరూ అలా నిశ్చేష్టులై ఉండడాన్ని చూసి ధర్మరాజు ఆందోళన చెందాడు. గుండె గొంతులో కొట్లాడిందతనికి.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
బుధవారం 9-1-2019

విజిలెన్స్ దాడులలో మూడున్నర టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి పట్టణంలో క్లబ్ రోడ్డులో కోటారు రామకృష్ణ అనే వ్యాపారి వద్ద నిల్వ ఉంచిన మూడున్నర టన్నుల రేషన్ బియ్యం మంగళవారం విజిలెన్స్ అధికారులు సోదాలు జరిపి పటుకున్నారు. ఈ దాడులలో విజిలెన్స్ సీఐ నారీమణి, హెడ్ కానిస్టేబుళుముబారక్ పాల్గొన్నారు. బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేస్తున్నారన్నారు.

కార్మికుల కోర్కెలను పరిష్కరించాలి


ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ నెల 8, 9 తేదీల్లో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం అనకాపల్లి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయం నుంచి కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులకు కనీస కోర్కెలను పరిష్కరించాలని, లేకపోతే గుణపాఠం చెబుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్మికులకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, అసంఘటిత కార్మికులు అందరికి ప్రభుత్వ ఖర్చుతో సంక్షేమ సౌకర్యాలు, స్కీమ్ వర్కర్ల కార్మికులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వైఎన్ భద్రం, మండల అధ్యక్షులు శ్రీరామదాసు అబ్బులు, నాయకులు బుద్ద వీరభద్రరావు, దివాకర్, సూర్యారావు, నేస్తాలు నాయుడు అప్పారావు, నూకరాజు, డీఎన్ మూర్తి, ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు హరిబాబు, రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకరరావు పాల్గొన్నారు.

ట్రైనీ కలెక్టర్‌గా దినేష్‌కుమార్



అనకాపల్లి, న్యూస్‌లీడర్: ట్రైనీ కలెక్టర్‌గా కె.దినేష్ కుమార్ (ఐఏఎస్) నియమితులయ్యారు. ఈ మేరకు దినేష్‌కుమార్‌కు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ట్రైనీ కలెక్టర్‌గా దినేష్‌కుమార్ జీవీఎంసీ అనకాపల్లి జోనల్ పరిధిలో తమ విధులు నిర్వహించనున్నారు.

పట్టాతో పాటు రుణం అందిస్తాం..


జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని అక్కిరెడ్డిపాలెం, సుందరయ్యపేట, సంపతిపురం గ్రామాలలో ఆరవ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెలాఖరుకు పేద ప్రజలందరికి ఎన్టీఆర్ లేఅవుట్లలో పట్టాల పంపిణీతో పాటు రెండు లక్షల రూపాయల రుణాన్ని మంజూరు చేస్తున్నామని, రైతులు స్థిరపడాలనే ఉద్దేశంతో సంపతిపురంలో ఉద్యానవన పంటలపై నేడు ప్రత్యేకించి రైతులు ఈ సీజన్‌లో ఏ పంటలు వేసుకోవాలనే విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. అక్కిరెడ్డిపాలెంలో గొర్రెల పెంపకందార్లను కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సమస్యలపై అక్కడ ప్రజలు అడిగారు. మైనింగ్ సెస్ నుంచి నిధులు మంజూరయ్యాయని, ఇప్పటికీ రోడ్లు వేయలేదని అడిగారు. టి.వెంకుపాలెంలో భూములు కోల్పోయిన రైతులందరికి ఎకరాకు ఆరు లక్షల రూపాయలు ఇచ్చి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే పీలా జన్మభూమి సభలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణరావు, టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, వైస్ గొర్లి అప్పలరాజు, పల్లెల గంగాభవానీ, ఎంపీటీసీలు రాపేటి రాము, గోవింద, మాజీ సర్పంచులు రేఖా అమ్మాజీ, నంబారు శ్రీనివాసరావు, రేఖా రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. జన్మభూమి సభ వద్ద జనసేనపార్టీ నాయకులు కొణతాల సీతారాం టి.వెంకుపాలెం రైతులకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు.

పట్టణంలోని పూడికమడక రోడ్డులో జన్మభూమి సభలో...

పట్టణంలో పూడిమడక రోడ్డులో జరిగిన జన్మభూమి మాఊరు సభకు ట్రైనీ కలెక్టర్, అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కమిషనర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే జన్మభూమి సభలు ప్రజలకు సమస్యలకు పరిష్కార వేదిక అని అన్నారు. ఈ యొక్క సభలను ప్రజలు వినియోగించుకొని వారియొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు. తాను ఈ రోజు జీవీఎంసీ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించానని, పట్టణ ప్రజలు, అధికారులు తనకు సహాయ సహకారాలు అందించాలని దినేష్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ రాము, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర, డీఈ వెంకటేశ్వరరావు, టీపీఆర్వో రమేష్, ఎలక్ట్రికల్ ఏడీఈ పార్థసారధి, ఏఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఏసీపీ అమర్‌నాథ్ జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు.

మాడుగుల శాసన సభ్యులుగా రెండవసారి బూడికి పోటీ చేసే అవకాశం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల వైఎస్సార్ సీపీ శాసన సభ్యులుగా ప్రస్తుతం పనిచేస్తున్న బూడి ముత్యాలనాయుడుకు సీటు ఖరారైందని పుకార్లు రావడంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. మాడుగుల నియోజకవర్గ ప్రజలు ఊహించని విధంగానే మరోసారి బూడికి పోటీచేసే అవకాశం ఏర్పడింది. టీడీపీ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఆశా చూపినా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీనే నమ్ముకొని ఉన్న ముత్యాలనాయుడు నిజాయితీని గుర్తించి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి బూడికి అవకాశం ఇస్తున్నారని పలువురు కార్యకర్తలు అంటున్నారు. మొదటి నుంచి రాజకీయాలలో మంచిపేరు తెచ్చుకున్న బూడి ముత్యాలనాయుడు పంచాయతీ వార్డు మెంబర్‌గా, సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, ఎంపీపీగా, జెడ్పీటీసీగా పదవులు చేపట్టి ఎమ్మెల్యేగా గెలిచి తన కలను సొంతం చేసుకున్నారు. ఈసారి ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విజయం సాధించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే మంత్రి అయ్యే అవకాశం బూడి ముత్యాలనాయుడుకు ఉంది. కార్యకర్తలను ఎప్పటికప్పుడు కలుస్తూ వారికి అందుబాటులో ఉంటూ కార్యకర్తల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించారు. ఇప్పటి వరకు 1952 నుంచి మాడుగుల శాసన సభ్యులుగా బోదంకి గంగునాయుడు, దొండా శ్రీరామ్మూర్తి, తెన్నేటి విశ్వనాథం, రామా కుమారిదేవి, బొడ్డు కళావతి, కురచా రాము నాయుడు, రెడ్డి సత్యనారాయణ, కరణం ధర్మశ్రీ, గవిరెడ్డి రామానాయుడు ఇప్పటి వరకు ఒకేసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రెడ్డి సత్యనారాయణమాత్రం నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవే కాకుండా పలురకాల పదవులు చేపట్టారు. ఈసారి రెండవసారి బూడి ముత్యాలనాయుడు విజయం సాధిస్తారని, మంత్రి అవుతారని కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారు.



వడ్డాదిలో సిఐటియు రాస్తారోకో

బుచ్చెయ్యపేట,న్యూస్‌లీడర్: ప్రభుత్వ విధానా లకు వ్యతిరేకంగా కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం మండలంలోని వడ్డాదిలో సిఐటియు ఆధ్వర్యంలో పలువురు మహిళా కార్మికులు ఆందోళన చేశారు. స్థానిక నాలురోడ్ల కూడలి వరకు ర్యాలీగా తరలివచ్చి అక్కడ కొద్ది సేపు రాస్తారోకో నిర్వహించి తమ నిరశన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మహిళావి భాగం జిల్లా కార్యదర్శి ఆరుణ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్, కాం ట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయా లని, కార్మికుల కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని,పెన్షన్‌తో కూ డిన రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఇఎస్ఐ, మెడికల్ లీవ్ సదుపాయాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మహి ళలు తమ డిమాండ్ల సాధనకు నినాదాలు చేశారు.ఈ నిరశనలో అంగన్వాడీ, మధ్యాహ్న భోజన, ఆశ కార్య కర్తల ప్రతినిదులు పి.వర లక్ష్మి, కె.మంగశ్రీ, ఎం.భవానీ,ఎం.ఉమ పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే జనసేన ధ్యేయం



మునగపాక, న్యూస్‌లీడర్: ప్రజా సంక్షేమమే జనసేన పార్టీ ధ్యేయమని ఎలమంచిలి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త సుందరపు విజయకుమార్ చెప్పారు. మండలంలోని ఆనందపురం తదితర గ్రామాల్లో జనసేన జనబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు జనసేన సిద్ధాంతాలను ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించారు. అలాగే పలువురు యువకులు పార్టీలో చేరగా వారికి కండువాలువేసి విజయకుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ ప్రసాద్, పెంటకోట స్వరూప్, భీమేష్, గణేష్, పాలిపిని రాము తదితరులు పాల్గొన్నారు.

9న గాయత్రీ కళాశాలలో జాబ్ మేళా

బుచ్చెయ్యపేట,న్యూస్‌లీడర్: మండలంలోని విజయరామరాజుపేట గాయత్రీ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఈనెల 9 వతేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రెడాక్స్ లేబరేటరీ వారి ఆద్వర్యంలో వైజాగ్ ఫార్మా ఎంఎన్‌సీ కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.18 నుండి 26 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన ఐటిఐ,డిప్లమో, ఇంటర్, డిగ్రీ, బిఎస్సీ (కెమిస్ట్రీ), బిజెడ్‌సీ, బి.ఫార్మసీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్దులు ఇంటర్వ్యూకు అర్హులని అన్నారు.ఎంపికైన వారికి రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి ఖచ్చితమైన ఉద్యోగవకాశం కల్పిస్తారని అన్నారు. ఇంటర్వ్యూకి అభ్యర్దులు పాస్‌ఫొటోస్, దృవపత్రాలుతో హాజరు కావాలన్నారు.

సీనియర్ నాయకులు తలారి రమణారావు మృతి

బుచ్చెయ్యపేట,న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాదికి చెందిన సీనియర్ నాయకులు తలారి రమణారావు మృతి చెందారు.అనారోగ్యం కారణంగా మంగళవారం తెల్లవారు జామున తన స్వగృహంలోనే తుది శ్వాస విడిచారు.రమణారావు గతంలో కాంగ్రెస్ పార్టీలో సుధీర్ఘకాలం పనిచేశారు.అనంతరం కొద్ది కాలం పాటు వైకాపాలో పనిచేశారు.ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

పాడిరైతులకు విశాఖ డెయిరీ బోనస్ పంపిణీ



బుచ్చెయ్యపేట, న్యూస్ లీడర్: పాడి రైతుల సంక్షేమానికి విశాఖ డెయిరీ అధిక ప్రాదాన్యం ఇస్తుందని, నాణ్యమైన పాలను సరఫరా చేసి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు సూచించారు. వడ్డాది పాలకేంద్రంలో సభ్య రైతులకు సోమవారం సంక్రాంతి బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డెయిరీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పాల సంఘం అధ్యక్షు డు వర్రి రాము, కార్యదర్శి చింతల నానాజీ, మాజీ వార్డు సభ్యులు తలారి శంఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెరకు కాటా వద్ద సీడీవోని నిలదీసిన రైతులు

మాడుగుల, న్యూస్‌లీడర్: కేజేపురం చెరకు కాటా వద్ద మంగళవారం ఉదయం కేజేపురం రైతులు సీడీవో కె.మల్లేఖార్జునరెడ్డిని, ఫీల్డ్‌మెన్ బి.రామకృష్ణను చుట్టిముట్టి ఆందోళన చేశారు. కేజేపురం చెరకు కాటాకు సంబంధించి 23వేల టన్నులు చెరకు సరఫరా చేయవలసి ఉండగా ఇప్పటికి 2,500 చెరకు మాత్రమే రవాణా జరిగిందని, దీని కారణంగా కాటాకు తెచ్చిన చెరకు ఎండిపోయి రైతులు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతుల ఆగ్ర హం వ్యక్తం చేశారు. ప్రతీ రోజు 140 టన్నుల చెరకు నాలుగు లారీల ద్వారా ఎగుమతి కావ లసి ఉండగా మూడు లారీల ద్వారానే ఎగుమతి అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముగ్గురు ఫీల్డ్‌మేన్ల పరిధిలో 12వందల మంది రైతులు ఉన్నారని, చాలా మందికి కటింగు ఆర్డర్లు ఇవ్వడంలేదని తెలిపారు. ఈ పరిస్థితి గమనించి గోవాడ షుగర్ ఫ్యాక్టరీ యాజమా న్యం రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పెంటకోట మాలినాయుడు, పాలకుర్తి సూర్య ప్రకాశరావు, కాళ్ల సూర్యనారాయణ, పొలమ రశెట్టి శంకర్రావు, బెన్నవోలు రమణ, పీలా శ్రీనివాసరావు, ఆడారి మహాలక్ష్మినాయుడు, భీశెట్టి వెంకటరావు, ఆడారి సన్యాసిరావు, సూరిశెట్టి వెంకటరావు పాల్గొన్నారు.



ఘనంగా సిదిరెడ్డి జన్మదిన వేడుకలు



కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు మంగళవారం షెటిల్ గ్రూప్ ఫ్రెండ్స్ షెటిల్ కోర్టులో నిర్వహించారు. మరిన్ని పుట్టిన రోజులు జరుపుకొని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఫ్రెండ్స్ కోరారు. ఈ కార్యక్రమంలో పావాడ సన్యాసిరావు కేక్ కట్ చేయించి శ్రీనివాసరావుకు తినిపించారు. ఈ కార్యక్రమంలో శివలంక సత్యనారాయణ, గోవింద్, పెంటకోట రామారావు, పెంటకోట కన్నారావు, కాండ్రేగుల నాగేశ్వరరావు, అప్పలరమణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకులు



ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి మున్సిపాలిటీలో పెద్దపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల కార్యదర్శి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బొద్దపు శ్రీనుతో పాటు మాజీ ఎంపీటీసీ అనసూయ కృష్ణ, బి.నూకినాయుడు, మరో ముగ్గురు తెలుగు దేశంపార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. మంగళవారం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి రాజీనామా పత్రం తయారు చేసి ఇస్తున్నామని లేఖలో తెలిపారు. రాజీనామా కారణం మున్సిపాలిటీలో టీడీపీ క్యాడర్ తమని పట్టించుకోకపోవడం, ఏ కార్యక్రమానికి పిలవకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. టీడీపీ ప్రతిపక్షంగా ఉన్న పది సంవత్సరాలు ఎన్నో పోరాటాలు చేసి మళ్లీ టీడీపీని అధికాంలోకి తెచ్చేందుకు కృషి చేశామన్నారు. ఏ పార్టీలోకి చేరేది తమ కార్యకర్తలతో సమావేశమై నిర్ణయి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, సూరిబాబు పాల్గొన్నారు.

సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు బంద్

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: తమ కోర్కెలను నెరవేర్చాలని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న బంద్‌లో భాగంగా మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ, మున్సిపాలిటీ, ఎల్ఐసీ తదితరలు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏస్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ రావు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు శామ్యూల్, ఏఐటీయూసీ జిల్లా కమిటీ మండల కన్వీనర్ దేవుళ్లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ, మున్సిపాలిటీ, ఎల్ఐసీ, యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

23వ వార్డులో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని 23వార్డులో ఎన్టీఆర్ నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ బొడ్డేడ మురళీ ఆధ్వర్యంలో మంగళవారం శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ చేతులమీదుగా జరిగింది. ఈ విగ్రహాన్ని కాలనీవాసుల సహకారంతో పెట్టడం జరిగిందని వార్డు అధ్యక్షులు బొడ్డేడ మురళీ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు బుద్ద నాగజగదీష్, మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు, బొడ్డేడ జోగినాయుడు, కొణతాల వెంకటరావు, బుద్ద ఈశ్వరరావు, రాపేటి సత్యనారాయణ, కొణతాల రాముడు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణకు నిరసనగా సమ్మె

అనకాపల్లి, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆంధ్రా బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూ టీ జోనల్ సెక్రటరీ కాండ్రేగుల హరికృష్ణ అన్నారు. మంగళవారం ఆంధ్రాబ్యాంకు ఉడ్‌పేట శాఖ దగ్గర బ్యాంకు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బ్యాంకింగ్ రంగం ప్రైవేటీకరణ నిరసిస్తూ తాము కూడా మంగళ, బుధవారాలలో నిర్వ హించిన తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వ హిస్తున్నామని తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు జీవితాలలో ఆటలాడుకున్న కేంద్ర ప్రభుత్వంపై కొన్నాళ్లుగా పోరాడుతూనే ఉన్నా కూడా తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోగా బ్యాంకుల ప్రైవేటీకరణ విలీనం వంటి నిరంకుశ చర్యలకు పాల్పడుతుందని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా బుధవారం గురువారం ట్రేడ్ యూనియన్లు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఎస్‌బీఐ మినహా దాదాపు 21 బ్యాంకులకు చెందిన ఉద్యోగులు సిబ్బంది ఈ రెండు రోజుల సమ్మెలో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. ఈ సమ్మెలో 10పెద్ద ట్రేడ్ యూనియన్లు పాల్గొన్నాయని, కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఏకపక్ష కార్మిక చట్టాల సంస్కరణలను నిరసిస్తూ ఈ సమ్మె చేపడుతున్నామని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు శరగడం శ్రీనివాస్, వీవీ ఆర్ కృష్ణ, దేవరాపల్లి శ్రీనివాసరావు, అప్పారావు, దాడి శ్రీనివాసరావు, తోట శ్రీనివాస్ భాస్కర్‌రావు, రాము, భారతి, రామ లక్ష్మి, మాలతి, లక్ష్మి పాల్గొన్నారు.




మోదీకి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధం

అవినీతిపరుడైన జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు నమ్మరు

జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: స్వర్గీయ ఎన్టీఆర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెన్నుపోటు పొడిచారని చెబుతున్న దేశ ప్రధాని నరేంద్రమోదీ 2014 ఎన్నికల ముందు తెలియదా అని జిల్లా టీడీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సోమవారం సాయంత్రం బైపాస్ రోడ్డులో, ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ బీజేపీ నాయకుడు ఎల్‌కే అద్వానీకి, సొంత భార్యకు వెన్నుపోటు పొడిచిన నీవా చంద్రబాబు గురించి మాట్లాడేది అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తన స్థాయి దిగజార్చి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్‌తో చంద్రబాబునాయుడు కలిశారంటూ మోదీ ఇప్పుడు మాట్లా డటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ రాష్ట్ర ప్రయోజనాలకు ఏ పార్టీ సహకరిస్తే ఆ పార్టీతో తాము కలిసి వెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. 2014 ఎన్నికల ముందు చంద్ర బాబుతో పొత్తుపెట్టుకొని మోదీ ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని, ఈ రాష్ట్రాన్ని ఎంతైనా ఆదుకోవలసిన అవసరం ఉందని ప్రగల్భాలు పలికిన మోదీ అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మార్చారని అన్నారు. దేశంలో అవినీతి రహిత రాష్ట్రాల జాబితాలో ఏపీకి రెండవ స్థానాన్ని కేంద్రం ఇచ్చిందని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికలలో ప్రధాని మోదీకి దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. 46వేల కోట్ల రూపాయల అవినీతి లో ఏ-1 నిందితుడిగా ఉన్న ప్రతిపక్షనేత జగన్మో హన్‌రెడ్డి చంద్రబాబుపై పుస్తకం విడుదల చేయడం చూస్తుం టే దొంగే దొంగ దొంగ అరచినట్లుగా ఉందన్నారు. పోలవరం నిర్మాణానికి ఇప్పటికి 65వేల కోట్ల రూపాయలు ఖర్చుయితే లక్ష కోట్లు అవినీతి జరిగిందని అవగాహనలేని తప్పుడు ప్రకటనలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నా లేకపోయినా కుటుంబ ఆస్తులను ప్రకటించి తన నిజాయితీని నిరూపించుకున్న మహోన్నత వ్యక్తి అని అన్నారు. అవినీతి కురుకుపోయిన జగన్మోహన్‌రెడ్డి ఒక్క ఏడాదైనా ఆస్తులు ప్రకటించారా అని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
బుధవారం 9-1-2019

ఎంఈఓగా భారతీరత్నం

డుంబ్రిగుడ న్యూస్‌లీడర్. మండల విద్యాశాఖ అధికారిగా పి.భారతీ రత్నంబాధ్యతలు చేపట్టారు స్థానిక ఎంపిడిఓ మీనాకుమారికి మండల పరిషత్ కార్యాలయంలో తన జాయినింగ్ కాఫీని అందిం చారు. ప్రస్తుతం అరకులోయ ఎంఇఓగా పనిచేస్తున్న ఈమెను మండల ఇన్‌చార్జి ఎంఇఓగా నియమిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండ లంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆమె నియామకంపై మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి



సీపీఎం,సీపీఐ,జనసేన పార్టీలతో
గిరిజన ప్రాంతాల అభివృద్ధి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

అరుకులోయ, న్యూస్‌లీడర్ ఆదివాసీలను మోసం చేసిన బిజెపి, టిడిపి, కాంగ్రెస్, వైసీపీకి ఓటు అడిగే హక్కు లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు అన్నారు. ఆదివాసీలు, ప్రజల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం పనిచేస్తున్న సిపిఎం, సీపీఐ, జనసేనా రాజకీయాలను బలపరచాలని కోరారు. విశాఖ జిల్లా అరకులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.సురేంద్ర అధ్యక్షతన జరిగిన నూతన రాజకీయ ప్రత్యామ్నాయ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పార్టీలు, ప్రభుత్వాలు మారినా, అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నట్లు ఎమ్మె ల్యే, ఎంపీలు మారినా అరకు నియోజకవర్గం అభివ ృద్ధి కాలేదని అన్నారు. నాలుగున్నరేళ్ల మోడీ, చంద్రబాబు పాలనలో సహజ సంపద, వనరులు కొల్లగొట్టే దోపిడీ వర్గాలు లాభపడ్డాయి తప్ప గిరిజనులు అభివ ృద్ధి చెందలేదన్నారు. రాష్టానికి ప్రత్యేకహోదా ఇస్తామని చెప్పి మోసాగిం చారని అన్నారు. ఎస్టీ,ఎస్సీల రిజర్వేషన్లు ఎత్తివేస్తున్నారని తెలిపారు. 75 కోట్లు తినడానికి కాంగ్రెస్ కు 50 ఏళ్ళు పడితే బీజేపీ కి 50 నెలలు పెట్టలేదని ఎద్దేవాచేశారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయకుండా అన్యాయం చేశారని విమర్శిం చారు. ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన మోదీ, చంద్ర బాబును గద్దెదించాలని అన్నారు. ప్రతిపక్ష బాధ్యత నిర్వ హించలేని, పాలకపక్ష తప్పుడు విధానాలను ప్రశ్నిం చలేని వైసిపికి అధికారం ఇస్తే ఏమి చేయగలుగుతారని ప్రశ్నించారు. నాణ్యమైన విద్య, వైద్యం, తాగునీరు లభించాలంటే నూతన రాజకీయ శక్తులకే సాధ్య మని అన్నారు. ఆదివాసీల సమగ్రాభివ ృద్ధికి వామపక్ష, నూతన రాజకీయ శక్తులను బలపర్చాలని కోరారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సీపీఐ నాయకుడు కె భూషణం, జనసేనా నాయకుడు ఎస్.ఆనంద్, ఐద్వా నాయకులు విజయ తదితరులు ప్రసంగించారు. భారీ ప్రదర్శనసభకు ముందు వేలాది మందితో ఎన్‌టిఆర్ మైదానం నుంచి మూడురోడ్లు జంక్షన్ వరకు భారీ ప్రదర్శన జరిగింది. డప్పుల వాయిద్యాలు, థింసా న ృత్యాల మధ్య ప్రదర్శన సాగింది.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత అందరిది

విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్



డిజిటల్ క్లాస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీకాంత్


విశాఖపట్నం,న్యూస్‌లీడర్ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత సమాజంలోని అందరిపైనా వుందని విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్ అన్నారు. జ్ఞానాపురంలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్లో పూర్వ విద్యార్థి సతీష్ మేకా సహకారంతో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి నైన తాను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పేద, దిగువ మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువగా చదువుతున్నారని వారికి సరైన సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్‌లతోపాటు వర్చువల్ పాఠాలను సులభతరంగా బోధించాలని సూచించారు. పూర్వ విద్యా ర్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని, భవిష్యత్తులో మరింత సహకారం అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కలిసి ఒక అల్యూమిని అసోసియేషన్ గా ఏర్పడి ఒకే వేదిక నుంచి స్కూల్ అభివ ృద్ధికి కృషి చేయాలని సూచించారు. గీతం విద్యా సంస్థల చైర్మన్ భరత్ మాట్లాడుతూ విశాఖలో విశాలమైన ప్రాంగణంలో, ఆట స్థలం తో పాటు ఉన్న ఇంత పెద్ద పాఠశాలను మరింత అభివ ృద్ధి చేయవచ్చని అన్నారు. అరుదుగా ఉండే ఇటువంటి పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు విద్యార్థులకు. అవసరమైన సహకారాన్ని తమ సంస్థ అందిస్తుందని హామీ ఇచ్చారు. డిజిటల్ క్లాస్ రూమ్ ల ఏర్పాటుకు సహకారం అందించిన సతీష్ మేకా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం సహకారంతో విశాఖ తూర్పు గోదావరి జిల్లాల్లో సుమారు 18 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. తమ సంస్థ అభీష్ఠి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమా లు చేయడానికి ఉన్నామన్నారు. ఆరో తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతియేటా మెరిట్ విద్యార్థులకు ఫీజులు, బుక్స్,ఇతర ఖర్చులను అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి ఆర్ సి ఎం విద్యాసంస్థల డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫాదర్ రత్నకుమార్, పాఠశాల ప్రధానఉపాధ్యాయుడు అప్పలనాయు డు, ఉత్తరాంధ్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. రవికాంత్, పూర్వ విద్యార్థులు టి.వెంకటేష్, తమ్ము మోహన్, మ ృణాల్ శ్రీకాంత్, రమేష్, కోడి శ్రీనివాసరావు, కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు

బాలవికాస్ ఫౌండేషన్‌లో ఉపాధి కోర్సులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : బాలవికాస్ ఫౌండేషన్ స్వచ్ఛంధ ఆధ్వర్యంలో బాలవికాస్ ఫౌండేషన్ బ్రిడ్జిస్కూల్ ఆవరణలో నాలుగునెలల ఉచిత కుట్టశిక్షణ కార్యక్రమాన్ని ఫౌండేషన్ కార్యదర్శి నవర ప్రకాశరావు జ్యోతి ప్ర జ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తీరిక సమయంలో స్వయంఉపాధి కోర్సులపై దృష్టిసారించి ఆర్థికంగా నిలబడేలా ఎదగాలన్నారు. కుటుంబానికి ఆసరాగా ఉపాధి కోర్సులు సహాయ పడతాయన్నారు. 40మంది మహిళలకు కుట్టుమిషన్‌లో శిక్షణ ఇస్తామని బ్యాంకుల సహకారంతో ఋణాలనుకూడా అందిస్తామన్నారు. ఇప్పుడు నిర్వహించబోయేది 7వ బ్యాచ్‌గా తెలిపారు. ట్రైనర్ కామేశ్వరి మాట్లాడుతూ తరగతులు ప్రతిరోజు ఉదయం 10.30నుంచి 12 గంటలవరకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీవీఎస్ ఉపాధ్యక్షులు పడాల వెంకటేశ్వరరావు, ఎవిన్ కాలేజ్ మాజీ లెక్చరర్ డా. బి.డి.గణేష్, లక్ష్మి,మహిళలు పాల్గొన్నారు.

బీఎంఎస్ అధ్యక్షుడిగా భవానిశంకర్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధసంస్థ భార తీయ పోర్ట్ అండ్ డాక్ మజ్దూర్ మహాసంఘ్ యూనియన్ ప్రెసిడెంట్‌గా కర్రా భవాని శంకరుడు ఎన్నికయ్యారు. నగరంలోని సీతారామ కళ్యాణమండపంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించారు. 52సంవత్సరాలుగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా విశిష్ఠ సేవలు అందించారు. 1989 డిసెంబర్ నుంచి బీఎంఎస్ ట్రేడ్ యూనియన్ విభాగం లో సేవలుఅందిస్తున్నారు. జిల్లా ప్రెసిడెంట్‌గా, విశాఖజోన్ ప్రెసిడెంట్‌గా, ఎపీ లీగల్‌సెల్ కన్వీనర్‌గా పనిచేసారు. 1998-2002 వరకు పోర్టుట్రస్టుకు ట్రస్టీగా వ్యవహరించారు.

మెట్టు దిగని ప్రభుత్వం.. పట్టువదలని ఉద్యోగులు

సహకార సంఘాలలో నిలిచిన లావాదేవీలు
నగదు, రుణాలు కోసం రైతులు ఎదురు చూపులు



రావికమతం, న్యూస్‌లీడర్: తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సహకార ఉద్యోగులు సమ్మెపై ప్రభుత్వం మెట్టుదిగలేదు. పట్టువదలని ఉద్యోగులు పోరాటం ఆపకపోవడంతో సంఘాలలో లావాదేవీలు స్తంభించిపోవడంతో బ్యాంకుల్లో డిపాజిట్లు చేసిన నగదు తీసుకొనేందుకు, కొత్త రుణాలు పొందేందుకు రైతులు, ఖాతాదారులు పిఎసిఎస్‌ల చుట్టు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. ఒక పక్క సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో సంఘాలలో కుదువపెట్టిన బంగారు ఆభరణాలు విడిపించుకొనేందుకు కూడా వీలు లేకపోవడంతో రుణగ్రహీతలు ఆవేదన చెందుతున్నారు. పిఎసిఎస్ ఉద్యోగులకు 2014 నుంచి పిఆర్‌సి అమలు కాలేదని, రోజంతా రైతు సేవలో ఉన్నా నెల నెలా జీతాలు చెల్లించలేదని, ఉద్యోగ పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లకు పెంచాలని, సహకార సంఘాలని కంప్యూటరీకరణ చేయాలని, కమర్షియల్ బ్యాంకుల వలే సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడిపై రుణాలు అందించాలన్న పలు డిమాండ్లపై గత నెల 17 నుంచి ఉద్యోగులు నిరహార దీక్షలు, పలు కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలతో ప్రభుత్వానికి తమ నిరసనలు వినిపిస్తున్నా స్పందించకపోవడంపై ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సమ్మెకు దిగి 21రోజులు కావస్తుం డటంతో సంఘాలలో డిపాజిట్లు దారులు, బంగారు ఆభరణాలపై రుణాలు పొందేదిన వారు, కొత్త అప్పులు, ఎరువులు కావలసిన వారు బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు:
వరి రైతులు దళారుల బారిన పడకుండా వారు పండించే పంటను నేరుగా ప్రభుత్వమే సహకార సంఘాలు ద్వారా కొనేందుకు రంగం సిద్ధం చేసింది. మండలంలో కొత్తకోట, రావికమతం పిఎసిఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. అయితే ఉద్యోగుల సమ్మెతో ధాన్యం కొనుగోలుకు విఘాతం ఏర్పడింది. ఉద్యోగుల సంఘాల దరిదాపుల్లోకి రాకపోవడంతో రైతులు ఎదురు చూస్తున్నారు. ఒక పక్క సంక్రాంతి సమీపిస్తుండటంతో పండిన పంట అమ్మి ఇంటిల్లిపాది సంతోషంగా గడపాలన్న రైతులు ఆశ ఆడియాశలుగానే ఉన్నాయి. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నారు.

డబ్బులుండి అప్పులు చేయాల్సిన పరిస్థితి



సంక్రాంతికి కొత్త అల్లుడికి మర్యాదలు చేయాలన్న ఉద్దేశ్యంతో కొత్తకోట కోఆపరేటివ్ బ్యాంకులో నగదు దాచుకున్నాను. అవి తీసుకో వడానికి వస్తే బ్యాంకులు సమ్మెలో ఉండటం వల్ల ఇవ్వడం కుదరదం టున్నారు. డబ్బులు ఉండగలిగి వేరే చోటఅప్పులు చేయాల్సి వస్తుంది. **భజన లక్ష్మి, దొండిపూడి**

ధాన్యం కొనుగోలుకు ఇబ్బందులు



ఉద్యోగులు సమ్మెలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఈ ఏడాది వర్షాలు లేక పంట తీవ్రంగా నష్టపోయాం. పంటలు కుప్పలుగా పెట్టిన సమయంలో వర్షాలు పడి తడిసి పోయాయి. వచ్చిన కాస్త పంటను అమ్ముకుందామంటే ఉద్యోగులు సమ్మెతో కొనేవారు

చందక వెంకటస్వామినాయుడు

జీతాలు ఇవ్వకపోతే ఎలా..?



రోజంతా పని చేసేది తమ పిల్లల భవిష్యత్ కోసమే. అప్పు కోసం సంఘానికి వస్తే సమ్మెలో ఉన్నట్లు తెలిసింది. ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లిం చకపోతే ఉద్యోగులు ఎలా పని చేస్తారు. ఇప్పటికే సహకార సంఘాలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. ఇలాంటి సంఘటన వల్ల ప్రజలు విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది. సత్వరమే వారి డిమాండ్లు పరిష్కరించాలి

.గర్రెడ్డి నూకరత్నం, కొత్తకోట

పండుగకైనా జీతాలు ఇవ్వండి



సంక్రాంతి పండగకైనా జీ తాలు ఇవ్వాలి. 8 నెలలు గా జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిం ది, ఇకనైనా ప్రభుత్వం స్పందించి మాకు కనీస అవసరాలు తీర్చే విధంగా స్పందించాలి.

సిద్దాబత్తుల రాజారావు, గుమస్తా, పిఎసిఎస్, కొత్తకోట

టీడీపీలో పలువురు చేరిక



పార్టీ కండువాలు కప్పి యువకులను ఆహ్వానిస్తున్న గణబాబు

ఎన్ఏ డి(న్యూస్ లీడర్) స్థానిక జీవీఎంసీ 67 వార్డు ప్రాంతానికి చెందిన పలువురు వైఎస్సార్ సీపీ యువత తెలుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు .ఈ మేరకు బుచ్చిరాజుపాలెంలో పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు పి గణబాబు నేత ృత్వాన స్థానిక టిడిపి నాయకుడు శరగడం అరుణ్ ఆధ్వర్యంలో సుమారు 300 మంది యువకులకు పైగా టిడిపిలో చేరారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఆదరణ దిశగా తీసుకువెళ్లే విధంగా ప్రతి ఒక్క మేరకు ఎమ్మెల్యే గణబాబు వారికి పార్టీ కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను సమగ్రంగా ప్రజల్లోకి అవగాహన దిశగా తీసుకెళ్లే విధంగా ప్రతి యువతి యువకులు ప్రచార దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు .ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న పథకాల దిశగా ప్రభుత్వ అభివ ృద్ధి ని నడిపిస్తున్న తీరును కు నిదర్శనంగా ఈ పార్టీలోకి చేరామని పార్టీలో చేరిన యువకులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

కవ్విస్తే సహించం



నిరసన తెలుపుతున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ ఉక్కుకర్మాగార యాజమాన్యం ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి కవ్వింపు చర్యలు సహించేది లేదని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ఎల్ఎంఎంఎం క్యాంటీన్‌లో స్టీల్ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు జె అయోధ్యరామ్ అధ్యక్షతన స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ముందుగా మానవహారాన్ని ఏర్పాటుచేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు విశాఖఉక్కులో 1%కూడా అమ్మకుండా కాపాడుకోగలిగామన్నారు. ఈ ఐక్యతను భగ్నం చేయడానికి యాజమాన్యం ప్రయత్నిస్తోందని వాటిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి వైటీదాసు, స్టీల్‌అఖిలపక్ష నాయకులు గంధం వెంకటరావు, మురళీరాజు, డి.ఆదినారాయణ, జి.బోసుబాబు, వై.మస్తనప్ప, జి.గణపతిరెడ్డి, సిహెచ్ సన్యాసిరావు, పి.రమణరెడ్డి, డి.సురేష్‌బాబు, టిజగదీష్, పరంధామయ్య, రాములునాయుడు, శ్రీనివాసుల నాయుడు, శేషుబాబు, డేవిడ్, యం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు

సాలూరు(న్యూస్ లీడర్)–ప్రతి నెల ఏదో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల దగ్గరు వెళ్లాలనే ఉద్దేశ్యంతో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ చెయ్యడం జరుగుతుందని రాష్ట్ర భూగర్భ, గనులశాఖమంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జన్మభూమి మాఊరు గ్రామభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గని మాట్లాడారు. గత నాలుగున్నరసంవత్సరాల కాలంలో అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి వాటిపై చర్చించి గ్రామంలో ఇంకా ఏమైనా మిగిలిపోయినవిఉఇటే వాటిని పరిష్కరించుటకు ఈ జన్మభూమి కార్యక్రమంద్వారా అవకాశం కలుగుతుందన్నారు. గ్రామ,మండల,జిల్లాస్థాయిలలో ప్రణాళికలు రూపొందించి వచ్చే ఐదు సంవత్సరాల్లో వాటిని అమలు చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వివరించారు.మానవ వనరుల అభివృద్ధికి,రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, విద్యాశాఖకు దేశంలోనే అత్యధిక నిధులు కేటాయించింది రాష్ట్ర ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్‌శోభా స్వాతీరాణి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి గ్రామంలో మిగిలిన సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు.

22న సీతమ్మధార షాపింగ్ కాంప్లెక్స్ బహిరంగ వేలం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఖాళీగా నున్న సీతమ్మధార షాపింగ్ కాంప్లెక్స్ కు జనవరి 22వ తేది ఉదయం 11 గంటలకు ఆశీలుమెట్ట రెండవజోన్ కార్యాలయం వద్ద బహిరంగవేలం నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఆసక్తి గల పాటదారులు బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా ఆ ప్రకటనలో తెలిపారు.

వాకర్స్‌క్లబ్ నూతన కార్యవర్గం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వాకర్స్ ఇంటర్నేషనల్ అనుబంధసంస్థ యస్ వాకర్స్ క్లబ్ విశాఖపట్నం నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. సంస్థ అధ్యక్షుడిగా ఆర్‌ఎస్‌ఆర్సీ మూర్తి, కార్యదర్శిగా మిసెస్ ఎవిఎన్ కళాశాంల గణితవిభాగ ఆచార్యుడు కెప్టెన్ డాక్టర్ ఎన్. రామకృష్ణ, కోశాధికారిగా ఎం వెంకటరావు, ముఖ్య సలహాదారుగా ఆచార్య ఎన్‌బివిఎస్ఎస్ ప్రసాద్, మీడియా అడ్వైజర్‌గా వీరభద్రరావు ఎన్నికయ్యారు. సహాయ కార్యదరి, డైరెక్టర్లు, ఈసీ మెంబర్లు ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిఆర్‌ఎన్ చంద్రమౌళి, గవర్నర్ డిస్ట్రిక్ట్ డాక్టర్ డిడి నాయుడు పర్యవేక్షణలో జరిగాయి. ఈసందర్భంగా కెప్టెన్ ఎన్‌రామకృష్ణ మాట్లాడుతూ సంస్థ సభ్యులలో స్నేహపూరిత వాతావరణం కల్పించి తద్వారా సేవా కార్యక్రమాలను,ఆరోగ్యప్రదమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామ ని చెప్పారు. అధ్యక్షుడు ఆర్‌ఎస్‌ఆర్సీ మూర్తి మాట్లాడుతూ సమాజసేవలో మన వాకర్స్‌క్లబ్ విశాఖపట్నాన్ని అత్యున్నత స్థానంలోకి తీసుకురావడానికి కృషి చేస్యాస్త్రతనన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వంజరి రామకృష్ణ, అధికసంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

33వ వార్డులో ప్రశాంతంగా జన్మభూమి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :33వ వార్డులో 6వ విడత జన్మభూమిమన ఊరు కార్యక్రమం జరిగినది . జన్మభూమిమన ఊరు కార్యక్రమానికి 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు హాజరయ్యారు .ఈ కార్యక్రమంలో ఎంబీసీ ఛైర్మెన్ కాకి గోవిందరెడ్డి, నియోజక వర్గం ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్‌రాజు, ముఖ్య అతిధులు గా హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి జీవీఎంసీ నోడల్ అధికారి ఏడీసీ మూర్తి సభాధ్యక్షత వహించారు .ఈ సందర్భం గా గంకల అప్పారావు గారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో నే తెలుగువాడి సత్తాను చాటిన శుభదినం అని పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం ఆర్థికం గా సహాయం చేయకపోయినా అపర భగీరధుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రాబు నాయుడు నాయకత్వంలో అర్థ రాత్రి 12 గంటలకు 22 ,045 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి దుబాయ్ కాంక్రీట్ రికార్డు బద్దలు గొట్టిన చంద్రాబు నాయుడుకి దక్కుతుందని తెలియజేసారు . అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసారు .

సంఘీభావ పాదయాత్ర

కురుపాం,న్యూస్‌లీడర్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు చేపడుతున్న ప్రజాసంకల్ప పాదయాత్ర ముగింపు దశకు వచ్చిన సందర్భంగా కురుపాంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర కురుపాం నియోజకవర్గ హెడ్ క్వాటర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ అధ్యక్షు డు పరీక్షత్ రాజు జడ్పీటీసీ శెట్టి పద్మావతి ఎంపీపీ ఇందిరా కుమారి శెట్టి నాగేశ్వరరావు నిషార్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మొక్కుబడిగా జన్మభూమి కార్యక్రమాలు

లక్కవరపుకోట, న్యూస్ లీడర్: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మ భూమి మాఊరు కార్యక్రమం పూర్తిగా మొక్కుబడిగా సాగు తున్నాయి. ఎల్.కోట మండలంలోని నర్మంపేట, పోతం పేట, లచ్చింపేట, రంగారాయపురం గ్రామాల్లో సోమవారం ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ప్రజలనుంచి కనీస స్పందన లేకపోవడంతో తూతూ మంత్రంగానే సభలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా చంద్రబాబును పొడిగిం చేందుకు ఏర్పాటుచేసిన బుర్రకథ పాటలకే పరిమితమ వుతున్నాయి. పనికిమాలిన కార్యక్రమా లుపెట్టి విలువైన ప్రజా సమయాన్ని, ధనాన్ని తెలుగుదేశం ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నాదని ప్రజలు తీవ్ర స్వరాలతో విమర్శిస్తున్నారు. సోమవారంనిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు తమ నివేదికలు చదవి ముగించారు.

మహిళలగౌరవ యాత్రకు విశేష స్పందన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రోజురోజుకి మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ముంబాయి నుంచి ఢిల్లీవరకు 10వేల కిలోమీటర్లు, 200 జిల్లాలు, 24 రాష్ట్రాల మీదుగా ఈ యాత్ర కొనసాగింది. దీనిలో భాగంగా విశాఖపట్నం ఆర్కెబీచ్ సమీపంలో వున్న వైఎంసిఎ వద్ద ఉదయం 7 గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు, అధికసంఖ్యలో యువతీ యువకులు పాల్గొనాలని విశాఖ ఫోరం ఫర్ చైల్డ్‌రైట్స్ ప్రెసిడెంట్ ప్రొ ఆర్టీ సంపత్‌కుమార్ పిలుపునిచ్చారు

11న కొత్తమ్మ చీరలు వేలం

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : స్థానిక కొత్తమ్మతల్లి దేవస్థానంలో భక్తులచే సమర్పించబడిన చీరలు, జాకెట్ ముక్కలు ఈనెల 11వ తేదీన ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలంలో విక్రయిస్తామని ఆలయమేనేజర్ వాకచర్ల రాధక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల భక్తులు నేరుగా 11వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆలయానికి చేరుకోని వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు. వివరాలకు ఆలయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

పూర్వవిద్యార్థుల అపూర్వకలయిక

ఆయనో ఐపీఎస్ అధికారి.. నిత్యం అధికారిక కార్యక్రమాలతో బిజీగా ఉంటారు.. మూడు జిల్లాల పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుంటారు.. తాను చదువుకున్న పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .కార్యక్రమం ముగిసిన తర్వాత పాఠశాల పరిసరాలు కలియతిరిగారు. తాను చదివిన తరగతి గదిలోకి వెళ్లి క్లాసులో పాఠాలు విన్న బెంచిపై కూర్చొని 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయారు. విద్యార్థిగా ఉన్నప్పుడు తాను కూర్చున్న బెంచి పైనే కూర్చుంటున్న విద్యార్థులతో ముచ్చటించారు. ఎలా చదువుతున్నారు అంటూ కుశల ప్రశ్నలు వేశారు. బాగా చదువుకోవాలి జీవితంలో పైకి రావాలి అంటూ స్ఫూర్తి నింపారు. ఆయనే విశాఖ రేంజ్ డీఐజీ సిహెచ్ శ్రీకాంత్.



పూర్వవిద్యార్థులతో విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్



తరగతిగదిలో విద్యార్థులతో విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ జ్ఞానాపురం లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో 1987 -88 సంవత్సరంలో ఆయన పదో తరగతి చదువుకున్నారు. ఇదే పాఠశాలలో నాలుగో తరగతి నుంచి చదువుకున్న తన బాల్యాన్ని గుర్తు చేసుకు న్నారు. శిక్ష తో కూడిన శిక్షణ ,మంచి చదువు అందించిన ఆనాటి గురువుల పాఠాలను మననం చేసుకున్నారు. అప్పటి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మాథ్యూ అల్పట్ , డ్రిల్ మాస్టర్ దాస్‌లకు వృత్తిపట్ల నిబద్ధతను గుర్తుచేసుకొని వారి సేవలను కొనియాడారు .డిఐజీ శ్రీకాంత్ వస్తున్నా రని తెలిసి హై స్కూల్ కి వచ్చిన పాత స్నేహితులను చూసి ఆనంద పరవశులయ్యారు. పూర్వ విద్యార్థులను ప్రస్తుతం స్కూల్లో చదువుతున్న వి ద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు .వారితో సెల్ఫీలు దిగారు .జీవితంలో పైకి రావాలంటే కష్టపడి చదవాలని గురువుల మాటను గౌరవిం చి ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు సూచించి వాళ్లలో స్ఫూర్తిని నింపారు .30 ఏళ్ల వెనక్కి వెళ్లి ఆనాటి మధురస్మృతులను గుర్తుతెచ్చుకుంటూ చెమర్చిన కళ్లతో తిరిగి వెళ్లారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం | బుధవారం 9-1-2019

ఇండోనేషియాలో భూకంపం



జకార్తా : ఇండోనేషియాలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.6గా నమోదైందని యూఎస్ జియోలజికల్ సర్వే అధికారులు తెలిపారు. మాలూకు ఉత్తర ప్రాంతంలోని టెర్నేట్ నగరంలో 60.5కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించామని అన్నారు. ప్రాణ, ఆస్తినష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదన్నారు. టెర్నేట్ నగరంలో ప్రకంపనలు రావడంతో ప్రజలు ప్రాణభయంతో వీధుల్లోకి చేరుకున్నారు.


ఎలగెలగా..!!

పవన్‌తో పడలేం..



రానురాను జనసేన పార్టీ వ్యవహారం గమ్మత్తుగా తయారవుతోంది. మొన్నటివరకు ఎవరైతే పవన్ ను ఆహా... ఓహో అంటూ పొగిడారో వాళ్లంతా మెల్లగా జారుకోవడం స్టార్ట్ చేశారు. పవన్ మా గుండెల్లో ఉన్నాడంటూనే, భుజంపై మరో పార్టీ కండువా కప్పుకుంటున్నారు. మొన్నటికిమొన్న పవన్ వినయ విధేయుడు బండ్లగణేశ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో అంతా ముక్కున వేలేసుకున్నారు. ఇప్పుడు ఏకంగా పవన్ ప్రాణస్నేహితుడు, ఆత్మలాంటి అలీ కూడా పక్కచూపులు చూడడంతో జనాలు షాక్ అవుతున్నారు. పవన్, అలీ మధ్య బంధం గురించి ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. లోకం మొత్తానికి తెలుసు వీళ్ల అనుబంధం గురించి. పవన్ ఎక్కడుంటే అలీ అక్కడుండాల్సిందే. అలీ లేని పవన్ సినిమాను ఊహించుకోవడం కష్టం. అలీ ఇంటి నుంచి పవన్ కోసం ప్రత్యేకంగా భోజనం కూడా వస్తుంది. ఈ విషయాన్ని పవన్ ఎన్నో సందర్భాల్లో చెప్పుకొస్తే, రీసెంట్‌గా అలీ కూడా తన పర్సులో పవన్ ఫొటో మాత్రమే ఉంటుందని చెప్పుకొచ్చాడు. కానీ రాజకీయాల దగ్గరకొచ్చేసరికి మాత్రం పవన్ అంటే అలీకి పడడంలేదు. తను జనసేనలో చేరననే విషయాన్ని పబ్లిక్ గానే చెప్పేసిన అలీ, రాజకీయంగా తనకు పవన్‌కు పడదనే విషయాన్ని పరోక్షంగా వెల్లడించాడు.

వాట్ అయామ్ సేయింగ్



ఈ రోజుల్లో ల్యాండ్ నెంబరు నుంచి కాల్ వస్తున్నదేమిటా? అని ఆశ్చర్యపోతూ ఫోన్ ఆన్సర్ చేశామంటే.. బాబుగారు.. మనల్ని పరామర్శించడం ప్రారంభిస్తారు. ఏపీలోని తెలుగు ప్రజలకు, ఏపీ రికార్డుల్లోనూ తమ నెంబర్లున్నందుకు ఇతర ప్రాంతాల్లో బతుకుతున్న వారికి కూడా ఈ హింస తప్పదు. క్రమంగా ప్రజలకు ఈ నెంబర్లు అలవాటైపోయాయి. 0866..తో ప్రారంభమయ్యే నెంబరు రాగానే.. చంద్రబాబు స్వరం వినాలనే ముచ్చట ఉన్నవారు తప్ప.. కాల్ కట్ చేయడం ప్రారంభించేశారు. దీంతో చంద్రబాబు సరికొత్త దొంగమార్గాలను ఎంచుకున్నట్లుగా కనిపిస్తోంది. 009911 లాంటి అయిదారు అంకెలు మాత్రమే డిస్ ప్లేలో కనిపించేలా ఇప్పుడు కాల్స్ వస్తున్నాయి. ఇదేదో నెంబరు అర్థం కావడంలేదే అని కొందరు, విదేశీ మిత్రులు కాల్ చేస్తున్నారేమో అని కొందరు పొరబాటుగా ఆన్సర్ చేసేస్తేనమస్కారం.. నేను మీ చంద్రబాబునాయుడును మాట్లాడుతున్నాను...' అంటూ ఆయన తొలుత పరిచయం చేసుకుంటారు. మళ్లీ చంద్రబాబు పరిచయవాక్యాలు ప్రారంభం అయిపోతాయి.. ఆవెంటనే కట్ చేయడం రివాజు అయిపోతోంది. తన బారినపడ్డ పాపానికి ఇలా ప్రజల్ని విసిగించడాన్ని చంద్రబాబు ఎప్పటికి మానుకుంటారో మరి!

సర్కార్ చిత్రం



బాలకృష్ణ సినిమా వస్తుందంటే.. ఆయన అభిమానుల్లో సందడి సహజమే. తెలుగుదేశంలో ఉన్న బాలయ్య అభిమానులు కూడా పార్టీ జెండాలు పెట్టుకుని రిలీజ్ సందర్భంగా హడావిడి చేస్తుంటారు. అయితే ఎన్టీఆర్ బయోపిక్ ని మాత్రం టీడీపీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రీరిలీజ్ వేడుకలంటూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ర్యాలీలు, ప్రదర్శనల్లో ప్రభుత్వం పూర్తిగా ఇన్వాల్వ్ అయింది. సాక్షాత్తూ రాష్ట్రమంత్రులే జెండాలు ఊపి ఎన్టీఆర్ ప్రచార రథాలను ప్రారంభించారు. మధ్యాహ్నం దాకా జన్మభూమి కార్యక్రమాలు కూడా వదిలేసి సినిమా ప్రచారంలో తరించారు. బయోపిక్ ప్రమోషన్ అంతా ప్రోటోకాల్ తో సంబంధం లేకుండా ప్రభుత్వ కార్యక్రమంలానే జరిగింది. థియేటర్ల విషయంలో కూడా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుంటున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. నైజాం ఏరియాలో తమఎత్తులు పారవు కాబట్టి.. ఏపీలో వీలైనన్ని చోట్ల ఎన్టీఆర్ బయోపిక్‌కి థియేటర్లు కేటాయించేశారు. ఇక విడుదల రోజు నుంచి వారంరోజుల పాటు అదనపు షోలు, టికెట్ రేటు పెంచుకోవడం, వీటితో పాటు వినోద పన్నురాయితీ... ఇలా అన్ని అస్త్రాలు టీడీపీ దగ్గర సిద్ధంగానే ఉన్నాయి.

ఎన్డీఏకు గుడ్ బై



ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో చేదు ఫలితాలు ఓ వైపు...కేంద్రంలోని అధికార ఎన్డీఏ కూటమి నుంచి ఒక్కో భాగస్వామ్య పక్షం దూరం అవుతున్న ఎపిసోడ్ మరోవైపు ఎదుర్కుంటున్న బీజేపీకి మరో షాక్ ఎదురయింది. ఎన్డీఏలోని చిన్న పార్టీల పట్ల బీజేపీ అనుసరిస్తున్న తీరు మారాలని – లేదంటే దేనికైనా తెగిస్తామని అప్నాదళ్ (సోనేలాల్) సోమవారం హెచ్చరించింది. బీజేపీ విషయంలో మన పార్టీ ఎటువంటి నిర్ణయాన్నయినా తీసుకోగలదు అని అప్నాదళ్ (ఎస్) అధ్యక్షుడు ఆశిష్ పటేల్ లక్నోలో తమ పార్టీ సభ్యులకు నర్మగర్భంగా తెలిపారు. లక్నోలో పార్టీ నేతలతో మాట్లాడుతూ 2014 నుంచి బీజేపీతో పొత్తును కొనసాగిస్తున్న మన పార్టీ పూర్తి నిజాయితీతో పొత్తు ధర్మాన్ని పాటిస్తున్నది. కానీ ఉత్తరప్రదేశ్ లో మన పార్టీకి లభించాల్సినంత గౌరవం లభించడంలేదు. ఈ విషయంలో బీజేపీ తన ధోరణిని మార్చుకోవాలి. లేదంటే మా నాయకురాలు అనుప్రియా పటేల్ (కేంద్ర మంత్రి) ఎంత దూరమైనా వెళ్లగలరు. ఏ నిర్ణయమైనా తీసుకోగలరు. ఆ నిర్ణయం ఎటువంటిదైనా మా పార్టీ మొత్తం మద్దతు తెలుపుతుందిఅని ఆశిష్ పటేల్ స్పష్టం చేశారు.

సార్వత్రిక సమ్మె పాక్షికం

ఏఐసీపీటీయూ బంద్‌కు మిశ్రమ స్పందన • మహానగరాల్లో ప్రజలకు ఇక్కట్లు



న్యూఢిల్లీ : ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఏఐసీసీటీయూ) ఇవాళ దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చింది. పబ్లిక్ మరియు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవటీకరణకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ధర్నా నిర్వహిస్తున్నాయి. కార్మికులకు కనీసం వేతనం, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ప్రతాప్‌గంజ్ పారిశ్రామిక వాడతో పాటు అనేక ప్రాంతాల్లో ఇవాళ కార్మిక సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. ఒడిశాలోని నేషనల్ హైవే 16పై ట్రాఫిక్ స్తంభించిపోయింది. భువనేశ్వర్‌లో కార్మిక సంఘాలు బంద్ పాటిస్తున్నాయి. కేరళలోనూ 48 గంటల బంద్‌కు పిలుపునిచ్చారు. కొచ్చి, తిరువనంతపురంలో బంద్ జరుగుతోంది. పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్‌లో బంద్ సందర్భంగా టీఎంసీ, సీపీఎం కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసు కుంది.

హైదరాబాద్ లో

కార్మిక రంగ సమస్యలపై 12 డిమాండ్లతో దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. 10 కార్మిక సంఘాలు రెండు రోజుల పాటు సమ్మెలో పాల్గొననున్నాయి. కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సామాజిక భద్రత, ధరలను నియంత్రించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. డిమాండ్ల విషయంలో కేంద్ర వైఖరిని నిరసిస్తూ సమ్మెకు పిలుపునిచ్చారు. ఉదయం నుంచే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు బంద్ పాటిస్తున్నారు.

స్తంభించిన ముంబై

కార్మిక సంఘాల సమ్మెతో ముంబై స్తంభించిపోయింది. బ్రహన్ ముంబై ఎలక్ట్రిసిటీ సైప్లై మరియు ట్రాన్స్ పోర్టు కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు. బ్రహన్ ముంబై కార్పొరేషన్ లో ఎలక్ట్రిసిటీ మరియు ట్రాన్స్ పోర్టు బడ్జెట్ ను కలపాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సామాజిక భద్రత కల్పించాలని, ధరలు నియంత్రించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సమ్మె కారణంగా ముంబైలో 33 వేల మంది కార్మికులు విధులకు హాజరు కాలేదు. 2,259 మంది కండక్టర్లు, 2,200 మంది డ్రైవర్లు సమ్మెలో పాల్గొనడంతో సుమారు 25 లక్షల మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 27 డిపోల్లో బస్సులు నిలిచిపోయాయి. అసోం, మేఘాలయ, మణిపూర్, బీహార్, రాజస్థాన్, గోవా, పంజాబ్, జార్ఖండ్, ఛత్తీస్ ఘడ్, హర్యానా రాష్ట్రాల్లో సమ్మె ప్రభావం అధికంగా ఉంది.



రిజర్వేషన్లు లేకుండానే ఆమె రాణించారు



నాగ్‌పూర్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసల వర్షం కురిపించారు. రిజర్వేషన్ల అవసరం లేకుండానే ఇందిరా గాంధీ తన ప్రతిభను నిరూపించుకున్నారని, పురుష నాయకుల కంటే ఆమె ఎంతో గొప్పగా పనిచేశారని కొనియాడారు. మహిళా రిజర్వేషన్లను తాను వ్యతిరేకించడం లేదని, కుల, మతాల ఆధారంగా రాజకీయాలు చేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నానని గడ్కరీ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన నాగ్‌పూర్‌లో మహిళా స్వయంశక్తి సంఘాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఎమర్జెన్సీని విధించినందుకు ఇందిరా గాంధీని బీజేపీ విమర్శిస్తుంటే.. మరో వైపు గడ్కరీ ఆమెను ప్రశంసించడం చర్చనీయాంశమయింది. కాంగ్రెస్ పార్టీలో ఇందిరా గాంధీ తన ప్రతిభను నిరూపించుకుని అంకితభావం కలిగిన పురుషుల కంటే ఎంతో గొప్పగా పనిచేశారు. ఇందుకు రిజర్వేషన్లు కారణమా? కేంద్ర మంత్రి సుష్మ స్వరాజ్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ లాంటి బీజేపీ నాయకులు కూడా రిజర్వేషన్ల అవసరం లేకుండానే చక్కగా రాణిస్తున్నారని గడ్కరీ అన్నారు.

10% ఈబీసీ కోటాపై సుప్రీం ఏమంటుందో !



న్యూఢిల్లీ : కులం ఆధారిత రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీంకోర్టు పరిమితి విధించింది. 1992 నాటి ఇందిరా సాహ్నీ వర్సెస్ కేంద్ర ప్రభుత్వం మధ్య కేసులో కోర్టు తీర్పునిస్తూ, రిజర్వేషన్ సదుపాయం అనేది సమానత్వ భావనను ధ్వంసం చేసేదిగా ఉండరాదు అని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం వెనుకబడిన తరగతులు (బీసీ)లకు 27 శాతం, షెడ్యూల్డు కులాలు, తరగతులకు 16 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఓబీసీలు తదితరులకు కలిపి మొత్తంగా 49 శాతం వరకు రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. ఇప్పుడు అగ్రవర్ణాల్లోని పేదలకు కూడా 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే అది 59 శాతానికి పెరుగుతుంది. ఇది సాకారం కావడానికి ప్రభుత్వం అనేక సవాళ్లను అధిగమించాల్సి ఉంటుంది. రాజ్యాంగం ప్రకారం లక్ష రూపాయలకన్నా తక్కువ వార్షిక ఆదాయం ఉన్న పౌరులు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి సామాజిక వర్గాలకు చెందనివారు ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈబీసీ)లుగా పరిగణింపబడతారు. ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల గురించి రాజ్యాంగంలో ఎటువంటి నిర్వచనం లేదు. ప్రభుత్వం ప్రతిపాదించబోయే బిల్లులో ఇది కీలకం కానుంది. ఈ రిజర్వేషన్లను అమలు చేయాలంటే.. ప్రభుత్వం తన రాజ్యాంగ సవరణ ప్రతిపాదనకు సర్వే గణాంకాలను జోడించాల్సి ఉంటుంది. బిల్లు ఆమోదం పొందినా.. అది న్యాయ పరిశీలనకు వెళ్లకుండా ఉండాలంటే.. బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూలులో చేర్చాల్సి ఉంటుంది. –న్యాయ పరిశీలనకు అందకుండా రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం ఆర్థిక వెనుకబాటుతనాన్ని ప్రాతిపదికగా ప్రవేశపెట్టాలని యోచిస్తున్నది. ఈ రిజర్వేషన్లను అగ్రవర్ణాలకు ఉద్దేశించిన నేపథ్యంలో ప్రభుత్వం ఆర్థిక వెనుకబాటుతనాన్ని ఎలా వివరిస్తుందో స్పష్టతలేదు. ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని ఉల్లంఘిస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రాజ్యాంగం పేదరికం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం లేదు. రిజర్వేషన్ల కల్పనకు ఆర్థిక కారణాలను పరిగణించడం లేదు. అంతమాత్రాన ప్రభుత్వం పేదలకు సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు, రుణాలు, ఆర్థిక సాయం రూపంలో సహాయపడుతున్నా రాజ్యాంగం అడ్డుపడటం లేదు. ఒకవేళ రాజ్యాంగాన్ని సవరించినా.. అది రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి వ్యతిరేకంగా ఉంటుంది గనుక దానిని కోర్టులో సవాలు చేసే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇప్పటికే కులాల ఆధారిత రిజర్వేషన్లు 49శాతం ఉన్నాయి. దీని జోలికి వెళ్లకుండా 10శాతం రిజర్వేషన్ కల్పించాలంటే మిగిలిన 51 శాతం నుంచి కేటాయించాలి. అప్పుడు బహిరంగ పోటీ 41 శాతానికి తగ్గిపోతుంది.

ఆలోచించి నిర్ణయం తెలుపండి

కడప స్టీల్‌ప్లాంట్ ఇనుప ఖనిజముపై కేంద్రం లేఖ

న్యూఢిల్లీ : కడపలో ఏర్పాటు చేయనున్న ఉక్కు కర్మాగారంపై ఇనుప ఖనిజముపై ఆలోచించి తమ నిర్ణయాన్ని తెలపాలని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శికి కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి వినయ్‌కుమార్ ఓ లేఖలో సూచించారు. మెకాన్ లిమిటెడ్ కంపెనీ వారికి ఇనుప ఖనిజం సరఫరాపై ఏపీ సర్కారు సర్వే నిర్వహించమని డిసెంబర్ 11న ఓ లేఖలో కోరింది. దీనిపై బెకాన్ కంపెనీ స్పందిస్తూ జీఎస్ఐ నిల్వలు జీ-2 లెవల్ లభ్యతపై ఇనుప ఖనిజ సరఫరా ఆధారపడి వుంటుందని 30 సం॥లకు నిరంతరంగా సరఫరా చేసే వీలుంటేనే తాము స్పందించగలమని ప్రభుత్వానికి తెలిపింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఇనుప ఖనిజ నిల్వల విషయంలో తగు నిర్ణయం ఆలోచించి రాష్ట్రప్రభుత్వం తీసుకొని ఉత్తమమైన నిర్ణయాన్ని తనకి వెంటనే తెలియజేయాలని ఈ విషయంలో కేంద్ర సహకారం ఎప్పుడూ వుంటుందని ఆ లేఖలో ఆయన తెలియజేశారు.

జర్దారీ ఆస్తులను జప్తు చేయాలి

పాక్ సుప్రీంకు జేఐటీ సిఫార్సు




ఇస్లామాబాద్: నకిలీ ఖాతాల ద్వారా సుమారు రూ.22 వేల కోట్ల మేర అవినీతికి పాల్పడిన కేసులో పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ ఆస్తులను జప్తు చేయాల్సిందిగా జాయింట్ ఇన్వెస్టిగేషన్ టీం (జేఐటీ) సుప్రీంకోర్టుకు సిఫారసు చేసింది. ఈమేరకు జేఐటీ కరాచీ, లాహోర్‌లలోని ప్రఖ్యాత బిలావల్ హౌజ్, ఇస్లామాబాద్‌లోని జర్దారీ ఇంటిని జప్తుచేయాలని కోరుతూ శనివారం సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. కరాచీలోని 5 ప్లాట్లతో పాటు న్యూయార్క్, దుబాయిల్లో ఉన్న జర్దారీ ఆస్తులను కూడా జప్తు చేయాలంది. దర్యాప్తు బృందం జర్దారీ పట్టణ, వ్యవసాయ భూములు, జర్దారీ గ్రూప్, అతని సోదరి ఫరీల్ తాల్పూర్ ఆస్తులపై విచారణ జరపాల్సిందిగా నివేదికలో కోరింది.

టర్కీలో మరో 100 మంది సైనికుల అరెస్ట్



అంకారా : సైనిక తిరుగుబాటు ఆరోపణలపై మరో 100 మంది సైనికులను అరెస్ట్ చేసినట్టు టర్కీ ప్రభుత్వం ప్రకటించారు. అరెస్టయిన సైనికులకు ఇస్లాం మత గురువు ఫెతుల్లా గులెన్‌తో సంబంధాలున్నాయని ప్రాసిక్యూటర్స్ కార్యాలయం వెల్లడించింది. సైనిక తిరుగుబాటుకు కుట్రపన్నిన వారెంతటివారైనా అరెస్ట్ చేస్తామని తెలిపింది. కాగా, 2016లో టర్కీలో సైనిక తిరుగుబాటు జరిగింది. అధ్యక్షుడు ఎర్డోగన్‌ను గద్దె దించేందుకు సైనికుల్లో ఓ వర్గం సైనిక తిరుగుబాటుకు తెరలేపింది. సైనికులు తిరుగుబాటుకు పాల్పడిన సమయంలో ఎర్డోగన్ వేరే దేశంలో ఉన్నారు. సైనిక తిరుగుబాటును అణిచివేయాలని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రెసిడెంట్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలు వీధుల్లోకి చేరుకొని తిరుగుబాటుదారులను చితకబాదారు. టర్కీలో చెలరేగిన సైనిక తిరుగుబాటు విఫలమైంది.

ఏం చెప్పావు గురూ



(ప్రత్యేక ప్రతినిధి)

ఏపీ వార్తలు తెలంగాణలో ఎందుకోయ్, ఆ దరిద్రం మాకు అవసరమా..? అని ఆమధ్య కేటీయార్ గుర్రుమన్నాడు ఆంధ్రా పత్రికల మీద... దానికి ఆర్కే కౌంటర్ ఏమిటీ అంటే..? మరి నువ్వు తెలంగాణ ప్రభుత్వ విజయాలపై ఎడాపెడా ఏపీ ఎడిషన్లకు ప్రకటనలు ఎందుకిస్తున్నావు అని అడుగుతున్నాడు... అంతేకాదు, ఏపీలో కేసీయార్ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని అనుకుంటున్నాడు కాబట్టి... ఈ విజయాలు ఏపీ ప్రజలకు బలంగా తెలియాలి కాబట్టి... కేంద్రంలో ఉపప్రధాని కావాలనే తన కోరిక నెరవేరాలంటే జగన్ కూడా తనతో జట్టుకట్టాల్సిన అవసరం ఉంది కాబట్టి... చంద్రబాబు ప్రభుత్వంకన్నా మేం గొప్పగా పనిచేస్తున్నట్టు ఏపీ ప్రజలకు ఎక్కాలి కాబట్టి... ఏపీలో చంద్రబాబు ఓడిపోవాలి కాబట్టి.. ఇలా ఏపీ ఎడిషన్లకు ప్రకటనలు ఇస్తున్నట్టుగా ఓ విశ్లేషణ రాసిపడేశాడు. అయితే రాధాకృష్ణ గారూ... తెలంగాణ ప్రభుత్వం బాగా పనిచేస్తుందని ఏపీ ప్రజలు భావించి, ఆ కేసీయార్ కు జగన్ దోస్త్ కాబట్టి, చంద్రబాబు బదులుగా జగన్ కు వోట్లేస్తారని మీ సందేహమా..? కేసీయార్ అలా భావిస్తున్నాడని మీ భావనా..? వారెవ్వా..? మరి ఇదే కేసీయార్ మూడేళ్లుగా దేశంలో ముక్కూమొహం లేని అనేక భాషల పత్రికలకు, అనేక రాష్ట్రాల పత్రికలకు వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ ప్రకటనలు ఇస్తున్నాడు... మరి అవి ఎందుకు అంటారు.? ఏపీలో జగన్ ను గెలిపించినట్టుగా ఆయా రాష్ట్రాల్లోనూ కేసీయార్ రాజకీయ వ్యూహాలు ఉన్నా యంటారా..? బెంగాల్లో మమతను, ఒడిశాలో నవీనను, బీహార్లో నితిశను, మహారాష్ట్రలో పడ్నవీసను... ఇలా అందరినీ ఓడించాలనే వ్యూహంతోనే ప్రకటనలు ఇస్తున్నాడంటారా..?


సరే, ఏపీ వార్తల దరిద్రం మాకెందుకు..? అని కేటీయార్ ఏదో నోరుజారాడు, మొన్నటిదాకా కలిసే ఉన్న ఏపీలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే ఆసక్తి తెలంగాణ పాఠకుల్లో కూడా ఉంటుంది. పైగా తెలంగాణలో సెటిలర్లు ఎక్కువ కాబట్టి అనేది ఓ రీజనబుల్ వాదన ఉంది. అది వదిలిపెట్టి, రాధాకృష్ణ ఎంత అడ్డగోలు సమర్థనకు దిగాడో చూడండి... "ఏపీలో ప్రతిపక్ష పాత్ర పోషించాలంటే ఏపీలో ఏం జరుగుతుందో, ఏం దరిద్రం ఉందే కేసీయార్ కు తెలియాలి కదా, ఆ పాయింట్ కేసీయార్ కు ఎందుకు తట్టలేదు సుమీ' అని హాహాశ్చర్యపోతున్నాడు... అంటే తనంతటతానే "ఏపీలో పాలన దరిద్రం" అని కలంజారి అంగీకరిస్తున్నాడా..? కడుపులో ఉన్న భావనే కలంలోకి ఎక్కిందా..? ఇవన్నీ సరే, ఏపీలో వార్తలు తెలంగాణలో చదవాల్సిందే... మరి మొన్నటిదాకా కలిసే ఉన్న తెలంగాణలో ఏం జరుగుతున్న దే ఏపీ ప్రజలకు తెలుసుకోవాలని ఉండదా..? మరి తెలంగాణ వార్తలు ఏపీ ఎడిషన్లలో ఎందుకు రావు..? వందల కోట్ల తెలంగాణ ప్రభుత్వ ప్రకటనలు పొందుతూ కూడా నాలుగు తెలంగాణ వార్తలు రాయాలనే సోయి ఎందుకు మీకు లేదు..? ఐమీన్, మీకు ప్లస్ ఈనాడుకు ప్లస్ సాక్షికి కూడా..! పోనీ, మీ భాషలోనే చెప్పాలంటే... ఏపీలో ఏం జరుగుతున్నదో మీరు రాస్తేనే కేసీయార్ కు తెలుస్తుందీ అనుకుందాం. మరి తెలంగాణలో ప్రత్యక్ష ప్రతిపక్షపాత్ర పోషించాలని తహతహలాడుతున్న చంద్రబాబుకు తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియవద్దా.? అందుకోసమైనా తెలంగాణ వార్తలు ఏపీ ఎడిషన్లలో రావద్దా మరి..?

బంగ్లాదేశ్ ప్రధానిగా హసీనా ప్రమాణం



ఢాకా: బంగ్లాదేశ్ ప్రధాన మంత్రిగా షేక్ హసీనా (71) నాలుగోసారి ప్రమాణంచేసి రికార్డు సృష్టించారు. బంగ్లాదేశ్ పార్లమెంట్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్ ఢాకాలోని బంగభవన్‌లో సోమవారం ఆమెతో ప్రధానిగా ప్రమాణం చేయించారు. ప్రధానిగా హసీనా ప్రమాణం చేయడం వరుసగా మూడోసారి కాగా, మొత్తంమీద నాలుగోసారి. ప్రస్తుతం హసీనాతోపాటు కొత్త మంత్రులు, సహాయ మంత్రులు, ఉప మంత్రులు ప్రమాణం చేశారు.

తాలిబన్ల దాడుల్లో 27 మంది మృతి



కాబూల్ : అఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్ నగరంపై తాలిబన్లు మెరుపుదాడులకు పాల్పడ్డారు. రెండు వేర్వేరు చోట్ల జరిగిన దాడుల్లో 27 మంది మృతి చెందారు. మృతుల్లో సైనికులు కూడా ఉన్నారు. మరో ఆరుగురు పౌరులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముంది. పాక్టికా ప్రావిన్స్ అధికారి బక్తియర్ గుల్ హెమత్ తెలిపిన వివరాల ప్రకారం...జానిఖెల్ జిల్లాలో రోడ్డు పక్కన పాతివున్న బాంబు పేలింది.

ఈ ఘటనలో ఆరుగురు పౌరులు మృతి చెందారు. బాగిస్ ప్రావిన్స్‌లో తాలిబన్ల మెరుపుదాడిలో 21 మంది సైనికులు మృతిచెందారు. కాగా, తాలిబన్ల ఏరివేత కోసం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నామని బాద్గీస్ ప్రావిన్స్ గవర్నర్ జమ్షిద్ షాహబీ తెలిపారు. అఫ్ఘాన్ సైన్యం దాడుల్లో 15 మంది తాలిబన్లు మృతి చెందగా, 10 మంది గాయపడ్డారని అన్నారు. ఖాదిస్ జిల్లాలో ఆదివారం జరిగిన పేలుడులో 14 మంది మృతిచెందారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
బుధవారం 9-1-2019

సురభి చేసిన శ్రీనివాస కళ్యాణం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సురభి నాటకోత్సవాలు స్థానిక కళాభారతి ఆడిటోరియంలో అత్యంత అట్టహాసంగా ప్రారంభించారు. ఈ నాటకోత్స వాలను రంగసాయి నాటక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నాట కోత్స వాల్లో భాగంగా శ్రీసాయిసంతోషి నాట్యమండలి సభ్యులు నాలుగు రోజులపాటు ఈ నాటకాలు ప్రదర్శించనున్నారు. నాటకోత్సవాలను పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, కళాభారతి కార్యదర్శి రాంబాబు, విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి.వి. రమణ మూర్తి, ఉత్తరాంధ్రా కళాకారుల వేదిక కార్యదర్శి ప్రసాద్, కళా పోషకులు కొణతాల రాజు, కలియుగ అర్జునులు సత్యనారాయణ, సురభి







సంతోషి, నాగబాబు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారం భించారు. నాటకోత్సవాల ప్రారంభంరోజున శ్రీనివాస పద్మావతి కళ్యాణం నాటకం ఆద్యంతం ఆహూతులను మైమరపించింది. కథనసం, సన్నివేశాలు, రంగాలంకరణ ప్రేక్షకుల్ని సమ్మోహితులను గావించాయి. కథాంశం ఏమంటే నారదుడు శ్రీహరిని గానము చేయుచూ భూలోకమునకేగి కలి యుగమున ధర్మములు నశించి, అధర్మము పెచ్చురిల్లిపోతున్న కారణంగా భృగుమహర్షి, ధర్మరక్షణార్ధం యజ్ఞము చేయదలచి, యజ్ఞ ఫలబోక్త వ్యమునకు తగినవారు త్రిమూర్తుల్లో ఒక్కరిని తేల్చేదనని, సత్య కైలాస లోకములకేగి బ్రహ్మ శంకరునకు శాపంబిడి తదుపరి వైకుంఠమున శ్రీమహావిష్ణువుని కాలితో వక్షస్థలమున తన్నగా, అదిచూచి మహాలక్ష్మి అవమానంతో భూలోకమునకేకి తపస్సు చేసుకొనుచుండెను. అంతట శ్రీ మహావిష్ణువు భూలోకమునకేగి ఒక పుట్టలో తలదాచుకొనగా ఆవు రూపంలో శంకరుడు ప్రతిరోజు పాలివ్వగా అదిచూచి గొల్లవాడు కర్రతో శ్రీమహావిష్ణువు తలపై కొట్టగా, పిశాచివి కమ్మని వానికి శాపమిచ్చును. తదుపరి వకుళమాత బిడ్డ శ్రీనివాసునిగా, పద్మావతి పరిణయమాడిన ఇతివృత్తంతో నాటకాన్నిరక్తి కట్టించారు. మంగళవారం ఆరుగంటలకు పాతాళభైరవి నాటకం ప్రదర్శించారు.













శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం ఉద్దానం రోడ్డులో మంగళవారం
జగన్ పాదయాత్ర దృశ్యాలు

సేవలతోనే సంతృప్తి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : పేదవారిని ఆదుకున్నప్పుడే అసలైన సంతృప్తినిస్తుందని సిఐఎస్ఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ కృష్ణారావు అన్నారు. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివేకానందుని జయంతి ఉత్సవాల్లో కృష్ణారావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు దంపతులను సంస్థ సభ్యులు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాధలకోసం సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. బడుగు బలహీన పేదవర్గాల వారిని ఆదుకోవడానికి యువత ముందుకు రావాలన్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం కారణంగా ఎంతోమంది అనాధలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ్రమంలోని చిన్నారులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎస్అప్పారావు, సంస్థ ప్రతినిధులు చింతపల్లి పోతరాజు, ఎంఎస్ఎన్ పాత్రుడు, డి కనకరాజు, కరీం, రాజు, ఉమాకుమారి తదితరులు పాల్గొన్నారు.





క్యాలెండర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మంగళవారం విశాఖ జిల్లా రాష్ట్ర ప్రభుత్వ నాలుగో తరుగతి ఉద్యోగుల సంఘం 2019 క్యేలెండర్ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ సృజన వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్. వెంకటరావు, ప్రధాన కార్యదర్శి యన్. చంద్రశేఖర్, అసోసియేషన్ ప్రెసిడెంట్. యన్. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వి.నాగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వై వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి యమ్.డి. ఫారూక్, వైస్ ప్రెసిడెంట్ ఆనంద్, అప్పారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



తిండిబోతు హీరోయిన్

అక్కినేని నాగచైతన్య సరసన సవ్యసాచి చిత్రంలో నటించింది నిధి అగర్వాల్. తొలి సినిమాతోనే డ్యాన్సింగ్ డాళ్ అన్న పేరొచ్చింది. ఈ బెంగళూరు బ్యూటీ ఆరంభమే నాగచైతన్య – అఖిల్ ఇద్దరితోనూ అవకాశాలు అందుకుంది. అఖిల్ సరసన నటిస్తున్న మిస్టర్ మజ్ను ఈ నెల 25న రిపబ్లిక్ డే కానుకగా రిలీజ్ కి వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టీజర్ పోస్టర్లు ఆకట్టుకున్నాయి. సింగిల్స్ మైమరిపి స్తున్నాయి. ఇకపోతే అక్కినేని చియాన్ అఖిల్ కి ధీటుగా డ్యాన్సులతో ఈ భామ మైమరిపిస్తుందనడంలో సందేహం లేదు. నిధి ఓవైపు టాలీవుడ్ లో నటిస్తూనే బాలీవుడ్ లో భారీ ఆఫర్లు అందుకుంటోంది. తాజాగా ఇక్కా అనే హిందీ చిత్రంలో నటించే అవకాశం అందుకుంది. ఇక తన తొలి చిత్ర కథానాయకుడు టైగర్ ష్రాఫ్ సోదరి కృష్ణా ష్రాఫ్ తోనూ స్నేహం మెయింటెయిన్ చేస్తోంది. తాజాగా నిధి అగర్వాల్ ఫుడ్డింగ్ హ్యాబిట్ కి సంబంధించిన వీడియో ఒకటి లైవ్ లోకి వచ్చింది. నిధి స్వయంగా దీనిని ఇన్ స్టాగ్రమ్ లో అప్ లోడ్ చేసింది. ఓ రెస్టారెంట్ లో ఫుల్ గా లాగిస్తున్న వీడియో ఇది. నిధి మాంచి ఫిష్ ఫ్రై తింటూనే – కేక్ లు ఆరాంగా లాగించేస్తోంది. ఒక్క మీల్ తో అరకేజీ బరువు పెరిగేంత టేస్టీ ఫుడ్ వండావ్! అంటూ చెఫ్ ని పొగిడేస్తూ కామెంట్ ని పోస్ట్ చేసింది. గోవా లో ఈ రెస్టారెంట్ ఉందని నిధి చెప్పిన దానిని బట్టి అర్థమైంది. గోవా పార్ట్ 2 కూడా చేయాల్సి ఉంది అంటూ వ్యాఖ్యానించింది. మొత్తానికి నచ్చిన చోట నచ్చిన ఫుడ్ తింటూ బాగానే ఎంజాయ్ చేస్తోంది నిధి.



వినయ విధేయుడి విధ్వంసం



మెగా ఫ్యాన్స్ ఎగ్జైట్ మెంట్ పీక్స్ కి చేరిపోతోంది. మరో మూడు రోజుల్లో విడుదల కానున్న వినయ విధేయ రామ కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఆన్ లైన్ బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. బెనిఫిట్ షోల కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. రంగస్థలం లాంటి డిఫరెంట్ మూవీ తర్వాత రామ్ చరణ్ చేస్తున్న అవుట్ అండ్ అవుట్ మాస్ ఎంటర్ టైనర్ కావడంతో పాటు దర్శకుడు బోయపాటి తోడవ్వడంతో అంచనాలు మాములుగా లేవు. ఇప్పటికే ట్రైలర్ తో పాటు పోస్టర్స్ లో రామ్ చరణ్ మాస్ అవతారం చూసి అభిమానులు గూస్ బంప్స్ తెచ్చేసుకున్నారు.

తాజాగా వచ్చిన మరో అప్ డేట్ మరింత కిక్ ఇచ్చేలా ఉంది. ఆ మధ్య ఈ మూవీలో కీలకమైన షెడ్యూల్ కోసం అజర్ బైజాన్ లో షూటింగ్ చేసిన సంగతి తెలిసిందే. బీహార్ నేపాల్ బోర్డర్ లో వచ్చే సన్నివేశాల కోసం మొత్తం అక్కడే తీసారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ ఒక్క ఎపిసోడ్ కోసమే 12 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారట. ప్రత్యేకంగా పిలిపించిన రష్యన్ ఫైటర్స్ తో పాటు స్థానికంగా వనరులను ఉపయోగించుకుని బీహార్ వాతావరణాన్ని ప్రతిబింబించేలా వేసిన సెటింగ్స్ అన్ని కలిపి భారీగా బడ్జెట్ అయినట్టు టాక్.

చొక్కా లేకుండా రామ్ చరణ్ చాతి మీద టాటూలతో బురదలో చేసే ఫైట్–గుర్రంపై వెళ్తుండగా వెనుక విలన్ గ్యాంగ్ తరిమే సీన్స్ అన్ని అక్కడే వస్తాయని తెలిసింది. ఈ యాక్షన్ బ్లాక్ చూస్తున్నంత సేపు అభిమానులు సీట్లలో కూర్చోవడం కష్టమే అని ఇన్ సైడ్ టాక్.ఆ రేంజ్ లో ఈలలు గోలకు హామీ ఇస్తోంది యూనిట్. వివేక్ ఒబెరాయ్ ఎంట్రీ కూడా ఇందులోనే ఉంటుంది. మొత్తానికి పేరుకు మాత్రమే వినయంగా కనిపిస్తున్నా తెరమీద విధ్వంసం రాముడు ఓ రేంజ్ లో చేసాడట.

కియారా కూడా అవే అబద్ధాలు

తెలుగు సినిమా పరిశ్రమలోనే కాకుండా అన్ని భాషల ఇండస్ట్రీల్లో కూడా కాస్టింగ్ కౌచ్ అనేది చాలా కామన్ అనేది అందరికి తెలిసిన విషయమే. కొత్తగా ఇండస్ట్రీలోకి వచ్చే వారు ఏదో ఒక సందర్భంలో ఎవరితోనో ఒకరితో కాస్టింగ్ కౌచ్ ఇబ్బంది ఎదుర్కొంటున్నారు గతంలో కూడా ఎదుర్కొన్నారు అంటూ ఇప్పటికే పలువురు గగ్గోలు పెడుతున్నారు. అయితే కొందరు మాత్రం ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్ అనేదే లేదు అంటూ మాట్లాడుతున్నారు. కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడితే ఎక్కడ అవకాశాలు దక్కవో అనే ఉద్దేశ్యంతో కాస్టింగ్ కౌచ్ లేదంటూ మాట్లాడుతున్నారు. ముఖ్యంగా స్టార్ హీరోయిన్స్ కాస్టింగ్ కౌచ్ అనేది ఇండస్ట్రీలో లేనే లేదు అంటూ చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కాస్టింగ్ కౌచ్ తమకు అస్సలు ఎదురు కాలేదని వ్యాఖ్యలు చేస్తూ ఉన్నారు. తాజాగా కైరా అద్వానీ కూడా అదే జాబితాలో చేరింది. బాలీవుడ్ లో హీరోయిన్ గా అవకాశాలు దక్కించుకునేందుకు చాలా కష్టపడ్డ కైరా అద్వానీ ప్రస్తుతం టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకుంది. ఇప్పటికే ఈమె నటించిన 'భరత్ అనే నేను' చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు తాజాగా 'వినయ విధేయ రామ' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అయ్యింది.

వినయ విధేయ రామ చిత్రం విడుదల సందర్భంగా మీడియాతో మాట్లాడిన కైరా అద్వానీ తాను ఎప్పుడు కూడా కాస్టింగ్ కౌచ్ ను ఎదుర్కోలేదని అసలు ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్ అనేది ఉన్నట్లుగా కూడా నా దృష్టికి రాలేదని చెప్పుకొచ్చింది. నా చుట్టు ఉన్న వారు కూడా నాతో ఎప్పుడు కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడినది లేదని పేర్కొంది. చేతిలో సినిమాలున్న కారణంగానే కైరా అద్వానీ ఇలా మాట్లాడుతోందని కొందరు విమర్శలు చేస్తున్నారు. చేతిలో సినిమాలు లేనప్పుడు మాత్రమే కాస్టింగ్ కౌచ్ గురించి హీరోయిన్స్ స్పందిస్తున్నారు. చేతిలో ఉన్న అవకాశాలు జారిపోతాయనే భయంతోనే కాస్టింగ్ కౌచ్ పై నిజాలు చెప్పేందుకు భయపడుతారు. కైరా కూడా అదే విధంగా



Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**